# విద్యార్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ పమేలా సత్పతి




16లో...

నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 6, జూలై 2023 | 16 పేజీలు

## నేటి నుండి గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె

- అధికారులకు సమ్మె నోటీస్ అందజేసిన కార్మికులు
- వేతనాల పెంపు, సర్వీస్ క్రమబద్ధీకరణకు డిమాండ్
- సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన



**నడిగూడెం, ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీలలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ మేరకు జిల్లా పంచాయితీ అధికారులకు, మండల పరిషత్ అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. గత నాలుగు రోజులుగా ఆయా మండలాల్లో గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగులు సమ్మె నోటీస్‌లను అందజేస్తున్నారు. నేటి నుండి నిరవధిక సమ్మెను కొనసాగించనున్నారు. జీవో 60 ప్రకారం వేతనాలను పెంచాలని మల్టీపర్పస్ వర్కర్ల విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నేటి నుండి సమ్మె బాట పట్టనున్నారు. ఐడి యాక్టు 1947, సెక్షన్ 22 అనుసరించి సమ్మె నోటీస్ అందజేశారు. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయితీలలో

2లో...

## యాదాద్రి భువనగిరి జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు




- జీవో ఎంఎస్ నెంబర్ 85
- హర్షం వ్యక్తం చేసిన జిల్లా ప్రజలు విద్యార్థులు

**భువనగిరి ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేసింది. జిల్లాకు వైద్య కళాశాల మంజూరు కావడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావంతులు, జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా 8 జిల్లాకు మెడికల్ కళాశాలలను మంజూరు చేస్తూ జీవో ఎంఎస్ నెంబర్ 85ను విడుదల చేసింది. యాదాద్రి భువనగిరి, గద్వాల్, నారాయణపేట, వరంగల్, రంగారెడ్డి, మేడ్చల్, ములుగు, మెదక్ జిల్లాలకు మెడికల్ కళాశాలలు మంజూరైయ్యాయి. పేద విద్యార్థులకు

2లో...

## అద్దె భవనంలో మైనారిటీ గురుకుల విద్యార్థుల అవస్థలు

- ఇరుకు గదుల్లో చదువు కొనసాగిస్తున్న విద్యార్థులు
- విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేని భవనం
- ఐదు సంవత్సరాలైన నేటికి సొంత భవనం లేని పాఠశాల



2లో...

**తుంగతుర్తి 05 ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రంలో మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పడి ఐదు సంవత్సరాలు పైగా అవుతున్న నేటికి అధికారులు సొంత భవనం ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు అరకొర వసతులతో అద్దె భవనంలో గాలి వెలుతురు సరిగా లేని అద్దె భవనంలో విద్యను అభ్యసిస్తున్నారు. అద్దె భవనానికి ప్రత్యామ్నాయంగా మరొక భవనం లేకపోవడంతో తప్పని పరిస్థితుల్లో అరకొర వసతులు ఉన్న భవనంలో గురుకుల పాఠశాలను నడిపిస్తున్నారు. ప్రస్తుతం పాఠశాల గత మూడు సంవత్సరాల క్రితం ఇంటర్ స్థాయికి ఉంచడంతో విద్యార్థుల సంఖ్య 500 పైకి చేరింది. ప్రస్తుతం పాఠశాల స్థాయిలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి వరకు 480 మంది విద్యార్థులు విద్యను అభ్యసించాల్సి ఉండాల్సి

## విద్యార్థులకు రాయితీ బస్‌పాసులు




2లో...

**ప్రభాతవార్త-నల్లగొండ :** ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థులకు బస్‌పాస్‌లు అందించేందుకు ఆర్‌టిసి సంస్థ సన న్నద్ధమైంది. విద్యాసంస్థల ప్రారంభం నుంచి జారీ మొదలు పెట్టినా ఇప్పుడిప్పుడే ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో విద్యార్థులకు ఉచిత, రాయితీ పాసులు అందించడానికి సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. పన్నెండేళ్లలోపు బాలురు, 18ఏళ్లలోపు బాలికలకు 20కిలోమీటర్ల వరకు ప్రయాణానికి ఉచిత పాసులు అందిస్తారు. పదో తరగతి లోపు

# నేటి నుండి గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె

మొదటి పేజీ తరువాయి

50 వేల మంది గ్రామపంచాయితీ సిబ్బంది పనిచేస్తున్నారు. పారిశుద్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు. ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు గ్రామపంచాయితీల్లో విధులను నిర్వహిస్తున్నారు. పనికి గుర్తింపు లేకపోవడం, భద్రత కల్పించకపోవడం, కనీస వేతనాలు చెల్లించకపోవడం, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించడం లేదు. దీంతో సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నిలుపుకోలేదు. దీంతో తిరిగి సమ్మె చేపట్టేందుకు సిద్ధమయ్యారు. పిఆర్సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయితీ సిబ్బందికి రూ. 19 వేలు వేతనం చెల్లించాలని జీవోలో పేర్కొన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లు, ఇతర ఫీల్డ్ సిబ్బందికి రూ. 19,500 వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లలను సిస్టెంట్ పంచాయితీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలని కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయలేదు. గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి) సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ స్పందన కొరవడడంతో కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు సిద్ధమయ్యారు. 2011 జనాభా ప్రాతిపదికన 500 మందికి ఒక కార్మికుడిని నియమించి పనులు చేయిస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికులను నియమించకపోవడంతో ఉన్న కార్మికులపై పనిభారం పడుతుంది. జీవో నెంబర్ 51 విడుదలకు ముందు పంచాయితీల్లో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. సమాన వేతనాలు ఇవ్వాలి. వేతనాలకు బడ్జెట్ ప్రభుత్వమే కేటాయించాలి. జీవో నెంబర్ 51 ప్రకారం మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రద్దు చేయాలని కోరినప్పటికీ ఫలిత ం లేకుండా పోతుంది. గ్రామపంచాయితీల్లో ట్రాక్టర్లను నడిపేందుకు ప్రత్యేక డ్రైవర్లు లేరు. ఉన్న కార్మికులతోనే డ్రైవింగ్ చేయిస్తున్నారు. ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించడం లేదు. ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో కార్మికులు, ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నారు. వేతనాలు పెంచకపోగా సర్వీస్ క్రమబద్ధీకరణ జరగడం లేదు. దీంతో నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమె ్మ చేపట్టనున్నట్లు నోటీసులు అందజేసి సమ్మెకు సిద్ధమవుతున్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ. 10 లక్షలు నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నారు. ఆదాయం ఉన్న గ్రామపంచాయితీల్లో వేతనాలను పెంచాలంటున్నారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయితీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్లు ఇప్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్గా రూ. 5 లక్షలు ఇవ్వాలంటున్నారు. కార్మికులపై వేధింపులు, అక్రమ తొలగింపులు నిలిపివేయాలని తదితర డిమాండ్లతో గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగులు నిరవధిక సమ్మె చేయనున్నారు. నేటి నుండి గ్రామాల్లో పనులు స్తంభించనున్నాయి. సమ్మె నోటీస్ ఇచ్చి వారం రోజులు గడిచినా ఈ విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడంతో నేటి నుండి గ్రామాల్లో పారిశుద్య పనులతో పాటు ఇతర పనులు స్తంభించనున్నాయి. ఈ సారి మా ్రతం సమస్యలు పరిష్కారమయ్యేంజూరు చేయాలని ఆయన కోరారు. కెసిఆర్ చేసిన సహాయంతోనే తన కూతురు డాక్టర్ కోర్సు పూర్తి చేసిందని జీవితాంతం రుణపడి ఉండే విధంగా సహాయం చేయాలని వారు కోరారు.

# అద్దె భవనంలో మైనారిటీ గురుకుల విద్యార్థుల అవస్థలు

మొదటి పేజీ తరువాయి

ఉండగా ప్రస్తుతం 384 మంది మాత్రమే విద్యార్థులు పాఠశాల స్థాయిలో చదువుతున్నారు. సరైన మౌలిక వసతులు లేవనే కారణంతో చాలా మంది విద్యార్థులు మధ్యలోనే టీసిలు తీసుకోని వెళ్తున్నారు. దీంతో పాఠశాల స్థాయిలో దాదాపు 100 ఖాళీలు ఉన్నట్లు అధికారులు తెలుపుతున్నారు. మరోపక్క ఇంటర్లో ఎంఈసి, సిఈసి గ్రూపులలో విద్యార్థులు 160 మంది విద్యార్థులు చేరాల్సి ఉండగా అందులో సైతం పెద్ద మొత్తంలో విద్యార్థుల సీట్లు ఖాళీగా ఉన్నాయి. దీనికి కారణం అద్దె భవనంలో సరైన మౌలిక వసతులు లేకపోవడమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు. విద్యార్థుల సంఖ్య ఏటేటా పెరగడంతో విద్యార్థులు ఇరుకు గదుల్లోనే విద్యా బోధన కొనసాగిస్తున్నారు. ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం లేదు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు ఉన్నప్పటికి వాటిలో సరైన నీటి సదుపాయం లేకపోవడంతో దుర్వాసన వస్తున్నాయి. ఇరుకు గదుల్లో సరైన గాలి వెలుతురు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బిగించిన ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు సైతం చెడిపోవడంతో అవి వాటి మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. ప్రభుత్వం ప్రతి నెల పాఠశాల మెయింటనెన్స్ కోసం ప్రభుత్వం పదివేలు చెల్లిస్తున్నప్పటికి అవి ఖర్చులకు సరిపోవడం లేదు. ముఖ్యంగా తరచూ ఫ్యాన్లు చెడిపోవడం వాటి మర్మత్తులతో పాటు స్టేషనరీ మూత్రశాలల ఫీనాయిల్ తదితర వాటికి డబ్బు సరిపోవడం లేదు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా డార్మెటరీ లేదు. ప్రభుత్వం మాత్రం అద్దె భవనాలకు నెలకు లక్ష రూపాయలకు పైగా చెల్లిస్తున్నప్పటికి సరైన వసతులు లేవని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. గురుకుల విద్య నిబంధన ప్రకారం ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాఠశాల ఆవరణలో నివాసం ఉంటూ విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లు చేసే విధంగా ఉండాలి కాని అవి ఎక్కడ కనిపించడం లేదు.

# విద్యార్థులకు రాయితీ బస్పాసులు

మొదటి పేజీ తరువాయి

బాలికలు మాత్రమే అర్హులు..ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వారికి ఇస్తారు. పాఠశాల నుంచి

**బస్ పాసుల ఛార్జీల వివరాలు (రూ.ల్లో)**

| కిలోమీటర్లు | నెలకు | 3 నెలలకు |
|---|---|---|
| 5 | 200 | 450 |
| 10 | 300 | 730 |
| 15 | 350 | 950 |
| 20 | 450 | 1200 |
| 25 | 500 | 1400 |
| 30 | 550 | 1550 |
| 35 | 650 | 1650 |

బోనఫైడ్ పత్రం, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకుని సమీపంలోని ఆర్టిసి బస్టాండ్లలోని బస్ పాసుల జారీ కేంద్రాల వద్ద రూ.50చెల్లిస్తేనే పాసు అందిస్తారు.

### డిడిలు చెల్లించాలి..

ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు బస్పాసులు మంజూరు చేయాలంటే సదరు ప్రైవేటు విద్యా సంస్థలు ఆర్టిసికి ఏటా డిడి రూపంలో నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఒకో ్క విద్యాసంస్థకు ఆర్టిసి ప్రత్యేకెంగా యూజర్ ఐడి, పాస్ వర్డులను కేటాయిస్తుంది. సూచించిన పేరు మీద డిడిలు తీసి, సమీపంలోని డిపోలోల అందజేయాలని అధికారులు చెబుతున్నారు. 200మందిలోపు విద్యార్థులున్న ప్రైవేటు పాఠశాలలు, రూ.750, 500లోపు విద్యార్థులున్న పాఠశాలలు రూ.1000, 500పైన విద్యార్థులున్న పాఠశాలలు రూ.1500 చెల్లించాల్సి ఉంటుంది.

### 35కి.మీలోపే..

ప్రభుత్వ పాఠశాలల్లోనే 12ఏళ్ల పైబడి విద్యార్థులకు రాయితీ బస్సు పాసులు అందిస్తారు. 35కిలోమీటర్ల లోపు మాత్రమే ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. కిలోమీటర్ల ఆధారంగా చార్జీలు వసూలు చేస్తారు. గుర్తింపు కార్డుల కోసం అదనంగా రూ.50చెల్లించాల్సి ఉంటుంది.

### సద్వినియోగం చేసుకోవాలి..

ఆర్టిసి అందిస్తున్న ఉచిత, రాయితీ బస్పాసులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 12ఏళ్లలోపు బాలురు, పదో తరగతి వరకు బాలికలకు 20కిలోమీటర్ల వరకు ఉచితంగా జారీ చేస్తాం. విద్యాసంస్థలు వారికి కేటాయించిన డిడిలు సకాలంలో చెల్లించి పాసుల జారీకి సహకరించాలని ఆర్టిసి అధికారులు చెబుతున్నారు.




# యాదాద్రి భువనగిరి జిల్లాకు
# మెడికల్ కాలేజీ మంజూరు

మొదటి పేజీ తరువాయి

అందని ద్రాక్షగా ఉన్న వైద్య విద్య తెలంగాణ ఏర్పాటు అనంతరం విద్యారంగంలో ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మకమైన మార్పుల నేపథ్యంలో వైద్య విద్య నేడు అతి సామాన్యులకు సైతం అందుబాటులోకి వచ్చింది. జిల్లాలోని ప్రతిభావంతులైన ఎంతో మంది విద్యార్థులు మెడికల్ సీట్లు సంపాదించి ఇతర రాష్ట్రాలకు లేదా కొది సీట్లు మాత్రమే ఉన్న వందల కిలోమీటర్లు ఉండే ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలకు వెళ్తున్నారు. ప్రభుత్వ కళాశాలలో సీట్లు రాని విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో లక్షల రూపాయలు డోనేషన్లు చెల్లించి దాదాపు రెండు కోట్ల ఖర్చుతో మెడికల్ కళాశాల నుండి బయటకు వస్తున్నారు. యాదాద్రి జిల్లా నుండి దాదాపు 200 మంది విద్యార్థులు విదేశాలలో ఇతర రాష్ట్రాల్లోని కళాశాలలో వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. మెడికల్ కళాశాల మంజూరుతో మన జిల్లా మన వైద్య కళాశాల అంటూ విద్యార్థులు ఇతర దేశాలకు, రాష్ట్రాలకు తరలి వెళ్లకుండా స్థానికంగానే వైద్య విద్యను పొందనున్నారు. తెలంగాణ ప్రభుత్వం 8 ఏళ్ల కాలంలో 29 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసింది. జిల్లాకు ఒక మెడికల్ కళాశాల కలిగిన రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఘనతకెక్కింది. నూతన కాలేజీల ఏర్పాటుతో రాష్ట్రంలో మెడికల్ సీట్లు పదివేలకు పెరగనున్నాయని జిల్లా వైద్య శాఖ అధికారులు తెలిపారు.

# మాట ఇచ్చారు..
# మధ్యలో వదిలేశారు

అనంతగిరి, జూలై 5 ప్రభాతవార్త

ఎతన కూతురు డాక్టర్ చదువును పూర్తి చేయడానికి అవసరమయ్యే ఖర్చులను భరిస్తామని మాట ఇచ్చి మధ్యలో వదిలేశారని మండల పరిధిలోని గోల్తండాకు చెందిన మాలోతు కృష్ణనాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మాలోతు కృష్ణా నాయక్ కూతురు మాలోతు ఇందు డాక్టర్ విద్యనభ్యసించేందుకు ఇతర దేశంలో మెడికల్ సీటును కేటాయించగా తన విద్యకు లక్షల్లో ఖర్చు అవుతుందని అంత ఖర్చును తాను భరించలేక బిఆర్ఎస్ ప్రభుత్వం సహాయం చేయాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో 2018వ సంవత్సరంలో రైతు సమ్మేళన సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తన సమస్యను విన్నవించగా ప్రజా సమక్షంలో కెసిఆర్ స్పందించి కృష్ణా నాయక్ కూతురు డాక్టర్ విద్యకు అయ్యే ఖర్చులను భరిస్తానని వెంటనే రూ. 20 లక్షలు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. కొంత మేరకు ప్రభుత్వం ఇచ్చిన నిధులతో డాక్టర్ విద్యను పూర్తి చేసేందుకు మాలోతు ఇందు ఇతర దేశంలో విద్యను పూర్తి చేసిందన్నారు. కానీ పూర్తి స్థాయిలో ఫీజులు చెల్లిస్తేనే తప్ప ఉత్తీర్ణత సర్టిఫికెట్లను కాలేజి యాజమాన్యం ఇవ్వడం లేదని ఈ విషయంపై ఇచ్చిన హామీ ప్రకారం కెసిఆర్ స్థానిక మంంత్రి జగదీశ్వర్రెడ్డికి భాద్యతలను అప్పగించగా మంత్రి జగదీశ్వర్రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి కెసిఆర్ను కలిసి రెండవసారి ధరఖాస్తును అందజేసి ముఖ్యమంత్రి చెబితేనే మిగిలిన నిధులను మంజూరు చేయిస్తానని మంత్రి జగదీష్రెడ్డి అంటున్నారని తెలిపారు. మంత్రి కార్యాలయం చుట్టూ సంవత్సరాల తరబడి తిరుగుతున్నా తన సమస్య తీరడం లేదని, ఇన్ని రోజులు హామీ నెరవేరుస్తామని చెబుతూ రోజుల తరబడి తిరుగుతున్నా కూడా మిగిలిన నిధులు రావడం లేదని ఆయన విలపించారు. తన కూతురు

ఇందువిద్య పూర్తయినా సర్టిఫికెట్ లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని వాపోయారు. తన కూతురు ఇందు విద్యకు అయ్యే ఖర్చును భరిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు తీరా మధ్యలో చేతులెత్తేయడంతో ఏమి చేయాలో పాలుపోక కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే తన కూతురు భవిష్యత్ బాగుపడుతుందని ఆశించిన తనకు నిరాశే మిగిలిందని, విద్యను పూర్తి చేసినా అర ్హత లేని డాక్టర్గా తన కూతురు మిగిలిపోతుందని ఆయన తెలిపారు.

బంజారా బతుకుల్ల వెలుగులు నింపేందుకు మరో సేవాలాల్గా కెసిఆర్ను భావించి తన సమస్యను విన్నవించామని తీరా మంత్రి జగదీష్రెడ్డి ఇస్తానన్న డబ్బులు రావని చెప్పడంతో అదే మాట ఆ రోజే చెప్పినట్లయితే తన కూతురు విద్యకు ఖర్చయ్యే ఖర్చులను తానే భిక్షం ఎత్తుకుని చదివించేవాడినని, చేయలేని దానికి హామీ ఎందుకని జగదీశ్వర్రెడ్డిని ప్రశ్నించగా అక్రమంగా తనపై పోలీస్ కేసు పెట్టించి అరెస్టు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీఎం కెసిఆర్ స్పందించి తన సమస్యను పరిష్కరించాలని తన కూతురు ఇందు అర్హత కలిగిన డాక్టర్గా సర్టిఫికెట్లు అందే విధంగా డబ్బులు మంజూరు చేయాలని ఆయన కోరారు. కెసిఆర్ చేసిన సహాయంతోనే తన కూతురు డాక్టర్ కోర్సు పూర్తి చేసిందని జీవితాంతం రుణపడి ఉండే విధంగా సహాయం చేయాలని వారు కోరారు.

# మర్రిగూడ ఎంపిపి అవిశ్వాసంపై అసమ్మతి ఎంపిటిసిల క్యాంపు

*మర్రిగూడ, జూలై 5 ప్రభాతవార్త*

మర్రిగూడ ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అవిశ్వాసంపై అసమ్మతి క్యాంపు బుధవారం 8 మంది ఎంపిటిసిలతో దేవరకొండ ఆర్డీవో గోపిరామ్ నాయక్ ముందు సంతకాల కోసం వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 4న నాలుగు సంవత్సరాలు పూర్తి కావడంతో గత నెల రోజులుగా మార్పుల చేర్పుల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. మొత్తం మర్రిగూడ మండలంలో 11 మంది ఎంపిటిసిలు కాగా ఖుదాభక్షుపల్లి ఎంపిటిసి తుమ్మల వరప్రసాద్‌గౌడ్, అంతంపేట ఎంపిటిసి నేనావత్ బంతిలాల్, దామెరభీమనపల్లి ఎంపిటిసి సిలివేరు విష్ణు, లెంకలపల్లి ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం, తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ, రామ్‌రెడ్డిపల్లి ఎంపిటిసి విన్నమ నేని శోభా రవీందర్‌రావు, శివన్నగూడెం ఎంపటిసి దాసరి మమత గోపాలులు తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణను ఎంపిపిగా ఎన్నుకోవడం కోసం క్యాంపులో ఉన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎంపిపిగా కొనసాగుతున్న మెండు మోహన్‌రెడ్డి ఒంటెద్దు పోకడలతో ఎంపి టిసిలను పట్టించుకోవడం లేదని, తాము టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగు తున్నామని మరి ఇతర ఏ పార్టీలోకి మారలేదంటూ టిఆర్ఎస్ పార్టీ చెందిన ఎ ంపిటిసి ఎంపిపిగా ఎన్నుకోవడానికి రంగం సిద్ధమైనట్లు ప్రస్తుత తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ ఆశాభావం వ్యక్తం చేస్తూ ప్రభాతవార్తతో తెలిపారు. ఎంపిపి మెండు మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఎరుగండ్లపల్లి, నామాపురం ఎంపిటిసిలు మద్దతు తెలుపుతున్నట్లుగా సమాచారం.




# జీవనశైలి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*కోదాడ రూరల్, జూలై 5 ప్రభాతవార్త*



జీవనశైలి వ్యాధుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. బుధవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల ప్రత్యేక స్క్రీనింగ్ ఈ నెలలో జిల్లా వ్యాప్తంగా ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం వలన మనం ఎన్నో వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. బీపీని అదుపులో ఉంచుకోకపోతే శరీరంలోని అవయవాలపై తీవ్రమైన దుష్ఫలితాలు ఉండే అవకాశం ఉంటుందని, ఆ ప్రభావం మెదడు, కన్ను, కిడ్నీల పనితీరుపై ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఆహారంలో ఉప్పు తగ్గించు కోవడం చాలా అవసరమన్నారు. ప్రతి రోజు అరగంట పాటు కనీస వ్యాయామం చేయా లని సూచించారు. అనంతరం ఆరోగ్య కార్యకర్తలకు బీపీ మిషన్లు పంపిణీ చేశారు. 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు తమ బీపీని ఆరోగ్య కార్యకర్తల వద్ద పరీక్ష చేయించు కోవాలని, ఒకవేళ రక్తపోటు అదుపులో లేకపోతే వైద్యాధికారులు సూచిం చిన మందులు క్రమం తప్పకుండా వాడాలని పేర్కొన్నారు. వీరి వెంట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుమాంజలి, ఆరోగ్య విస్త రణ అధికారి సురేంద్ర, రూపవతి, కళ్యాణి, కల్పన, మంగ, రజియా, జయ కుమారి, నీరజ, రాధ, వీరలక్ష్మి, జయకుమారి పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు పోటీలు

*ప్రభాతవార్త, సూర్యాపేట*

ఈ నెల 14న తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ నందు 4,5వ తరగతుల్లో ప్రవేశానికి సంబంధించి జిల్లా స్థాయి పోటీలు(ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్ట్) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి బి. వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలి పారు. 4వ తరగతిలో ఎంపిక చేయడానికి 1/9/2014 నుండి 1/8/2015 మధ్య జన్మించి ఉండాలన్నారు. 5వ తరగతిలో ఎంపిక కావడానికి 1/9/2013 నుండి 1/8/2014 మధ్యలో జన్మించి 4వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, జనన ధృవీకరణ పత్రం, రీసెంట్ పాస్ ఫోటోలు 10, 3, 4వ తరగతుల ప్రోగ్రెస్ రిపోర్టులు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలతో 14వ తేదీ ఉదయం 8:30 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాజరు కావాలన్నారు.

## ఆరోగ్య మాత జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

*కోదాడ టౌన్, జూలై 5 ప్రభాతవార్త*



తెలంగాణ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు దేశినేని రాజశేఖర్ నాయుడు కుమార్తె ఆరోగ్య మాత జ్ఞాపకార్థం బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో, శనగల రాధా కృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో బ్రెడ్, పండ్లు, స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాప జ్ఞాపకార్థం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే నేడు ప్రభుత్వ వైద్యశాల, శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో మానసిక విద్యార్థులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ నారాయణ, నాయకులు నూకల గోపాలస్వామి యాదవ్, సిబ్బంది జ్యోతి, మణెమ్మ, జానయ్య, బత్తుల కోటి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

*నడిగూడెం, జూలై 5 ప్రభాతవార్త*

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 10న ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో యర్రయ్య తెలిపారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. వివిధ శాఖలకు సంబంధించి చర్చ జరగనున్నందున అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

## లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా కట్టెబోయిన గురవయ్య

*నిడమనూరు, జూలై 5 ప్రభాతవార్త*




నిడమనూరు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్టెబోయిన గురవయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన లయన్స్ క్లబ్ సమావేశంలో ఆయనను ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ రామాంజనేయులు, అశోక్‌రెడ్డి, సతీష్‌కుమార్, ఎర్రమాద శ్రీనివాస్, చేకూరి హనుమంతరావు, పాంపాటి శ్రీనివాస్, నేతాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌చారి, అశోక్, వెంకటరెడ్డి, కొండా శ్రీనివాస్‌రెడ్డి, వీరయ్య, చేకూరి సూరయ్య, తిరుపతాచారి, మట్టపల్లి రావు, మెరుగు మధు, అంకతి సత్యం, పోలే డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ తీరుతో చెరుకు రైతులకు తీరని నష్టం

*కోదాడ రూరల్, జూలై 5 ప్రభాతవార్త*

చెరుకు పండించిన రైతుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా నాయకులు కత్రం నాగేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంవత్సర కాలం పాటు పండించిన చెరుకు పంటకు క్వింటాకు రూ. 400 చెల్లిస్తేనే గిట్టుబాటు అవుతుందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కేవలం రూ. 10 పెంచడంతో రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. పెరిగిన ఎరువులు, డీజిల్ ధరలతో చెరుకు రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని, పెరిగిన ధరలకనుగుణంగా స్వామినాధన్ కమిటీ సిఫారసుల ప్రకారం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలన్నారు.

## రైతుల ఖాతాలకు వేసిన లాకులు తీయాలని డిమాండ్

*నడిగూడెం, జూలై 5 ప్రభాతవార్త*




బ్యాంకులలో రైతుల ఖాతాలకు వేసిన లాకులను వెంటనే తీయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బిఐ ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల ముందు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. బ్యాంకుల్లో రైతుల ఖాతాలకు వేసిన లాకులను వెంటనే తీసేలా బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండి వైఖరి విడ నాడాలన్నారు. అమలుకు నోచని హామీలను ఇస్తూ రైతులను మభ్యపెట్టడం సరైంది కాదన్నారు. ఖాతాలకు లాకులు వేయడంతో లావాదేవీలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. అనంతరం బ్యాంకు మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూతు కూరి వెంకటరెడ్డి, బృందావనపురం సర్పంచ్ బెల్లంకొండ హనుమయ్య, సిపిఎం నాయకులు కొరట్ల శ్రీనివాస్, పుట్టా చంద్రయ్య, రవి, శ్రీను, గోపాలకృష్ణ, నగేష్, పుల్లయ్య, భిక్షం, తిరపయ్య, రాంరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రిలే నిరహార దీక్ష

*మర్రిగూడ, జూలై 5 ప్రభాతవార్త*




మండల కేంద్రమైన మర్రిగూడ పిఎసిఎస్ కార్యాలయం ఎదుట రైతులు రిలే నిరహార దీక్షను బుధవారం నిర్వహించారు. తమకు న్యాయం చేసేంత వరకు దీక్షను కొనసాగిస్తామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా ఫోన్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ సహకార సంఘం అధికారులతో విచారణ చేయించి న్యాయం చేసే విధంగా తక్షణ చర్యలు చేపడతానన్నారు. అనంతరం రైతులు పిఎసిఎస్ కార్యాలయానికి తాళం వేశారు. ఈ కార్యక్రమంలో మ ర్రిగూడ, ఎరుగండ్లపల్లి కొనుగోలు కేంద్రాల పరిధిలోని రైతులు రిలే నిరహార దీక్షలో పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా బహుకరణ

*మునగాల, జూలై 5 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల బ్యాచ్ బుధవారం పాఠశాలకు ఇనుప బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీతారామరాజు సదరు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన

నడిగూడెం, జూలై 5 ప్రభాతవార్త

స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో బుధవారం షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన, మహిళలు, పిల్లల భద్రత తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు షీ టీమ్స్ ఇంచార్జి, సూర్యాపేట డిఎస్పీ నాగభూషణం, ఎస్ఐ ఎం. ఏడుకొండలు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. పోలీస్ కళా బృందం వివిధ అంశాలపై ఆలపించిన గేయాలు ఆకటుకున్నాయి. సెల్‌ఫోన్లు, మహిళలు, ఆడపిల్లలు, లింగ వివక్షత తదితర అంశాలపై ప్రదర్శించిన కళారూపాలు ఆకట్టుకున్నాయి. 100 డయల్, ఓటిపి ఫ్రాడ్స్, టోల్‌ఫ్రీ నెంబర్ 1930, సెల్‌ఫోన్ వినియోగంతో కలిగే అనర్థాలు, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆటపాటల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఎఎస్ఐ పాండునాయక్, నడిగూడెం ఎఎస్ఐ జగన్నాథం, హెడ్‌కానిస్టేబుల్ మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించేందుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నీరుగార్చకు ండా ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. సోషల్ మీడియాతో కలుగుతున్న అనర్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. సైబర్




నేరాలపై గ్రామీణ ప్రాంత ప్రజలను విద్యార్థులు చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ ఎం. వసంత, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, నాగార్జున, కృష్ణ, లెక్చరర్ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది వీరబాబు, భాస్కర్, వెంకటేశ్వర్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శేఖర్ కుటుంబానికి వైస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డి చేయూత

నేరేడుచర్లటౌన్ జూలై 5 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీకి చెందిన ఒంగోజు శేఖర్ ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందగా బుధవారం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. శేఖర్ చిత్రపటానికి పూలమాలలువేసి రూ.10వేల ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. అనంతరం రామాపురంకు చెందిన మొండె నాగరాజు ఇటీవల మరణించగా దశదిన కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్దిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్‌గుర్రం మార్కండేయ, బిఆర్ఎస్ పార్టీ ప్రదాన కార్యదర్శి చిత్తలూరి పెదసైదులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంట సైదులు, రూపాని ఉదయ్, టి.శ్రీకాంత్, కొమ్రరాజు వెంకట్, రాజేష్, ఇంతియాజ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

-కల్లూరు సర్పంచ్ నాగరాజు

నేరేడుచర్లరూరల్ జూలై 5 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి హరితహారం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కల్లూరు సర్పంచ్ పల్లెపంగు నాగరాజు పిలుపునిచా ్చరు. బుధవారం నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో ప్రతి ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిననర్సరీల దా ్వరా పంపిణీ చేస్తున్న మొక్కలు చాలా నాణ్యమైనవని, ప్రతి ఒక్కరు మొక్కలను తీసుకొని నాటి పెంచు కోవాలన్నారు. పంచాయితీపరిధిలో ఉన్న ప్రతి రహదారి వెంట సుమారు 15వేల మొక్కలను నాటనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి కె.పద్మ, ఫీల్డ్ అసిస్టెంట్ బుడిగె శోభన్‌బాబు, వార్డు మెంబర్ రేణుక శేఖర్, మేకపోతుల పిచ ్చయ్య, బుడిగె వెంకటేశ్వర్లు, గొడ్డేటి పుష్ప, నాగేశ్వరరావు, పగిడిపల్లి సుజాత, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూలై 5 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చ కులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు,కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకం ద్వారా రూ.5 లక్షలు అందించాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 5 ప్రభాతవార్త




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న గృహలక్ష్మి పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలుఅందజేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఏర ్పడి 9 సంవత్సరాల కాలంలో కొత్త రేషన్‌కార్డులు, కొత్త ఇండ్ల నిర్మాణం చేపట్టలేదని, ఇటీవల కాలంలో గృహలక్ష్మి పథకం పేరుతో ఇంటి స్థలం ఉన్నవారికి రూ.3 లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని కానీ ప్రస్తుతం ఉన్న సిమెంట్, స్టీల్, లేబర్ ఛార్జీలు విపరీతంగా పెరిగినందున ఇంటి నిర్మాణానికి కనీసం రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందించాలని, అదే విధంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధు, కుల వృతులవారికి ప్రభుత ్వం అందిస్తున్న ఆర్థిక సహాయంలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు యల్లావుల రమేష్, చిలకరాజు శ్రీను, జక్కుల శ్రీను పాల్గొన్నారు.

## రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ జూలై 5 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రైతులకు రుణాలను ఇస్తున్నామని రైతులు సద్వినియోగంచేసుకోవాలని పిఏసిఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. బుధవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు స్వల్పకాలిక రుణాలు, దీర్ఘకాలిక రుణాల కింద పాడిగేదెలు, గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం(పౌల్ట్రి), ట్రాక్టర్ వరికోత యంత్రాలు, వరినాటు యంత్రాల రుణాలు ఇవ్వడంతోపాటు అన్ని రకా ల వరి విత ్నాలు, జీలుగు విత్తనములు, అన్ని రకాల పురుగు మందులు, ఎరువులు, 4 స్ట్రోక్ పవర్ స్ప్రేయర్‌లు అందుబాటు ధరలలో కలవని రైతులు సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు. అనంతరం



మొదటి వార్డ్ డైరెక్టర్‌గా ఇందిరాల లక్ష్మిని ఆమోదిస్తూ తీర్మానించినందున ఆమె చైర్మన్‌కు, డైరెక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్‌రెడ్డి, డైరెక్టర్లు దేవరం మల్లీశ్వరి, కందుల పద్మ, దుగ్గి బ్రహ్మం, జక్కుల నరేందర్, జక్కుల మల్లమ్మ, కాసాని నరేష్, అల్వాల ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## నల్లగొండకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 5 ప్రభాతవార్త



నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ సమావేశానికి బుధవారం నల్లగొండ పార్లమెంట్ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పట్టణం నుండి తెలుగుదేశంపార్టీ శ్రేణులు నల్లగొండకు తరలి వె ళ్లారు. నల్లగొండలో జరిగే సమావేశంలో నూతనంగా ఏర్పాటైన నల్లగొండ పార్లమెంట్ కమిటి ప్రమాణ స్వీకారంరాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బిసిసెల్‌రాష్ట్ర కార్యదర్శి ఎలక వెంకటేశ్వర్లుగౌడ్, పొందూరు సత్యనారాయణ, అయిల వెంకన్నగౌడ్, దొంతగాని సోములుగౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, బత్తిని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మగర్జన బహిరంగ సభ జిల్లా కన్వీనర్‌గా ఫణికుమారశర్మ

నేరేడుచర్లటౌన్ జూలై 5 ప్రభాతవార్త



ఈనెల 9న హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే తెలంగాణ బ్రహ్మగర్జన బహిరంగ సభకు సూర్యపేట జిల్లా కన్వీనర్‌గా నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామానికి చెందిన అన్నంబొట్ల ఫణికుమారశర్మను బహిరంగ సభ చైర్మన్ వెల్లంపల్లి జగన్‌మోహన్‌శర్మ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఫణికుమారశర్మ మాట్లాడుతూ బ్రాహ్మణుల హక్కుల సమస్యల సాధనకై నిర్వహించే బహిరంగ సభ జయప్రదం కోసం తనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. బ్రాహ ్మణుల ఆత్మగౌరవం కోసం జరిగే బ్రహ్మగర్జన బహిరంగ సభకుజిల్లా వ్యాప్తంగా బ్రాహ్మణ అర్చక కుటుంబసభ్యులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

# ఉపాధ్యాయులకు అండగా పిఆర్‌టియు: మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

చిట్యాల రూరల్, జూలై 5 ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు పిఆర్‌టియు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు 2023-24 సంవత్సరానికి గాను సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంస్థ పిఆర్‌టియు అని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి పిఆర్‌సిలో 30 శాతం ఫిట్ మెంట్ ఇచ్చిన ఘనత పిఆర్‌టియుకే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయులందరూ పిఆర్‌టియు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాళం నారాయణరెడ్డి,



గౌరవాధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, రాష్ట్ర భాద్యులు చిలుముల బాల్‌రెడ్డి, వెంకట్‌రావు, శేఖర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సత్తయ్య, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాదె వెంకట్‌రెడ్డి, చిట్యాల మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోలి స్లీవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే

చిట్యాల, జూలై 5 ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీ 7వ వార్డు ఇందిరానగర్ కాలనీకి చెందిన జిట్ట నరసమ్మను మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గత నెల రోజుల క్రితం నాలుకకు క్యాన్సర్ రావడంతో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నటువంటి ఆమెను పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి ఆమె కుమారులు జిట్ట భిక్షం, దుర్గేష్‌లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, కొసనం అశోక్, చిత్రగంటి శ్రీను, చల్ల రాజు, అమరోజు నవీన్ తదితరులు ఉన్నారు.

# హ్యాపీనెస్ కోర్సు శిక్షణా శిబిరం కరపత్రాల ఆవిష్కరణ

చిట్యాల రూరల్,

మండలంలోని ఆరెగూడెం గ్రామంలో ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ నెల 8వ తేదీ నుండి నాలుగు రోజులు హ్యాపీనెస్ ప్రోగ్రాం, సుదర్శన క్రియ, యోగా, మెడిటేషన్ శిక్షణా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్దుడు తెలిపారు. బుధవారం చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో శిబిరానికి సంబంధించిన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా బుద్దుడు మాట్లాడుతూ సుదర్శన క్రియతో మనలోని ఒత్తిడిని జయించవచ్చని, ధ్యానం, యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య పరిస్థితిని మెరుగుపర్చుకోవచ్చని పేర్కొన్నారు. శ్వాసకు సంబంధించిన కొత్త



విధానాల ద్వారా మనలోని ఒత్తిడిని దూరం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలయ్య, లింగస్వామి, నర్సింహ, లడే రాములు, రాంబాబు, మురళి, మోతయ్య, సోమయ్య, ముత్యాలు, మారయ్య, లింగమ్మ, పద్మ, యాదమ్మ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపి నెమ్మాది భిక్షంను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

పెన్‌పహాడ్, జూలై 5 ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నెమ్మాది భిక్షం ఎడమ కాలుకు గత నాలుగు రోజుల క్రితం సూర్యాపేట శివ జ్యోతి ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరగడంతో బుధవారం మండలంలోని లింగాల గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్నతో పాటు బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్బంగా ఎంపిపి భిక్షం యోగక్షేమాలను తెలుసుకుని త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంపిపిని పరామర్శించిన వారిలో మండల నాయకులు నల్లపు శ్రీనివాస్, దాచేపల్లి సుధాకర్, రణపంగు దుర్గయ్య, రణపంగ బద్రి, లొడంగి వెంకటేష్, సోషల్ మీడియా వారియర్స్ గుండు మణిదీప్, మామిడి నవీన్, రణపంగ దుర్గయ్య పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పిఆర్టీయూ లక్ష్యం

## మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్

కట్టంగూర్, జూలై 5 ప్రభాతవార్త



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు ఎనలేని కృషి చేస్తుందని మాజీ శాసనమండలి సభ్యులు పూల రవీందర్ పేర్కొన్నారు. బుధ వారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు మండలశాఖ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా పూల రవీందర్ మాట్లాడుతూ త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని, ఉపా ధ్యాయుల పెండింగు బిల్లులు,మెడికల్ బిల్లులు త్వరలోనే ఇప్పించే బాధ్యత మాది అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాళం నారాయణ రెడ్డి, మాజీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, రాష్ట్ర సంఘ బాధ్యులు బండ రమేష్‌రెడ్డి, అంబటి అంజయ్య, సంగెం వెంకట మోహన్, అల్వాల్ రాధకిషన్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నిమ్మన గోటి వెంకటరమణ,సట్టు గోపి, రాష్ట్ర బాధ్యులు గాదె రామిరెడ్డి, కొత్త అమృతయ్య, జిల్లా బాధ్యులు , వెంకట్‌రెడ్డి, ధనంజయ, రాజశేఖర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రంగరాజు జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయంశక్తితో ఎదగాలి

పెన్‌పహాడ్, జూలై 5 ప్రభాతవార్త

యువత స్వయంశక్తితో ఎదగాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మసీద్ వద్ద పేరాల నాగేందర్ నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మీకళ్యాణ్ మిల్క్‌ను సెంటర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ప్రజలకు మిల్స్ సెంటర్‌లో పాలు, పెరుగు అందుబాటులో ఉంటాయని, మిల్క్ సెంటర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిజివిబి బా ్యంకు మేనేజర్ పి. వెంకటేశ్వరరావు, క్యాషియర్ డి. ప్రశాంత్, గ్రామస్తులు చనగాని రాంబాబు, షేక్ లతీఫ్, ఒగ్గు వీరయ్య, సాయన్న, గూడపూరి రవి, షేక్, సైదులు, ఒగ్గు సోమయ్య, సన్నాయిల సైదులు, స్వామి పూర్ణచందర్‌రావు, పి. పురుషోత్తం, వెంకటేష్, మండవ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

పెన్‌పహాడ్, జూలై 5 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొమ్మిదవ విడత హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి రాంపతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మండలం లో 2 లక్షల మొక్కలు నాటి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ప్రభుత ్వ స్థలాలు, పాఠశాలలు, వీధులు, ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటా లన్నారు. నాటిన మొక్కలను కాపాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమా వేశంలో ఎంపీవో నరేష్, ఈసీ ఎక్కస్వామి, పంచాయితీ కార్య దర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

డిండి, జూలై 5 ప్రభాతవార్త



డిండి మండల కేంద్రానికి చెందిన కాంపల్లి పర్వతాలు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న చేయూత ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి. కృష్ణ, మునగపాటి శ్రీను, జులూరి మహేష్, గుర్రం రాకేష్, నూనె జనార్ధన్, చింతపల్లి నరేష్, సింకారు సైదా తదితరులు పాల్గొన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం

కట్టంగూర్, జూలై 3 ప్రభాతవార్త

కట్టంగూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ పోరెండ్ల సునీత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ సమావేశానికి మండలంలోని సర్పం చులు, ఎంపిటిసిలు హాజరుకావాలని, వివిధ శాఖలకు సంబంధించిన అధి కారులు ఆయా శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారంతో హాజరు కావాల్సిందిగా కోరారు.

# ఆహ్లాదకరంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలు

నార్కట్‌పల్లి, జులై 5 ప్రభాతవార్త

చిన్నారులకు విజ్ఞానంతో పాటు ఆహ్లాదాన్ని, ఆనందాన్ని అందించడానికి పరిసరాలను అందంగా తీర్చిదిద్దేందుకు పూర్తి కృషి చేస్తున్నట్లు నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని హమాలిగడ్డ అంగన్‌వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.అదే విధంగా జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి నిధులు మూడు లక్షల రూపాయలతో భవనాన్ని అందంగా రంగులతో తీర్చి దిద్దామని తెలిపారు.చిన్నారులకు , గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న,ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు సరిత, అంజమ్మ, వార్డు సభ్యులు మేడబోయిన శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, పుల్లెంల మహేశ్, పసునూరి శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 5 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలైన గ్రీన్ ఉడ్ పాఠశాల, శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లలో ఎక్కడా లేనివిధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వెంటనే అధికారులు చర్యలు తీసుకొని అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన వీరమల్ల సుందరయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు, జిల్లా విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుందరయ్య మాట్లాడుతూ అడ్మిషన్లు, పుస్తకాలపేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పాఠశాలల యాజమాన్యాలు వసూలు చేస్తున్నారన్నారు. అంతేగాకుండా స్కూల్ బస్సుల కిరాయిల పేరుతో వేలరూపాయలు వసూలు చేస్తూ పిల్లలకు కనీసం సీట్లు లేకుం డా నిలబడి ఇంటికి వస్తున్నారన్నారు.

## నీట్‌లో గిరిజన విద్యార్థి ప్రతిభ

డిండి, జూలై 5 (ప్రభాతవార్త)



జాతీయస్థాయి పరీక్ష నీట్‌లో మారుమూల ప్రాంతానికి చెందిన ఓ గిరిజన విద్యార్థి చక్కటి ప్రతిభను కనబరిచాడు. వివరాల్లోకి వెళితే డిండి మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గదర్లతండాకు చెందిన ముదావత్ సుజిత్ నీట్‌లో ఆలిండియాలో 1097వ ర్యాంకును సాధించగా రాష్ట్రస్థాయిలో 2747 ర్యాంకును సాధించాడు. ఎలాంటి కోచింగ్‌కు లేకుండా స్వతంగా ఇంటివద్దనే ఉంటూ మంచి ర్యాంకును సాధించడంపై తల్లి దండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి కృషి

నార్కట్‌పల్లి, జులై 5 (ప్రభాతవార్త)

అంగన్‌వాడీ కేంద్రాలలో ఆకట్టుకునే పెయింటింగ్‌లతో పిల్లలకు విజ్ఞానాన్ని వినోదాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నామని మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని చౌటబావి అంగన్‌వాడి కేంద్రానికి జడ్పీ నిధులు మూడు లక్షలతో భవనం పూర్తిగా పెయింటింగ్ , ఎంపిపి నిధులు రెండు లక్షలతో ప్రహరి గోడ నిర్మాణం, బాత్‌రూం పనులు పూర్తయిన నేపథ్యంలో స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి తో కలిసి కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలకు త్వరలో పెయింటింగ్ వేయించేందుకు ప్రత్యేక నిధుల మంజూరుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.కేంద్రంలో చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యమైన, పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు.అనంతరం అంగన్‌వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, సూపర్‌వైజర్లు సరిత అంజమ్మ, వార్డు సభ్యులు మేడబోయిన శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, పుల్లెంల మహేశ్, పసునూరి శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యకరమైన భవిష్యత్తు

నార్కట్‌పల్లి, జులై 5 (ప్రభాతవార్త)



గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు కావలసిన పౌష్టికాహారాన్ని అందించి ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడంలో అంగన్‌వాడ కేంద్రాలు ఎంతో దోహదపడుతున్నాయని ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య అన్నారు. బుధవారం బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో నూతనంగా పెయింటింగ్ వేయించిన ఆంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించి సామూహిక అన్నప్రాసన, అక్షరాభాస కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు.కార్యక్రమంలో సర్పంచ్ యానాల మాధవి అశోక్ రెడ్డి, కార్యదర్శి రామస్వామి, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు ,టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పడమటి సోమారం మథర్ డెయిరీ చైర్మన్‌గా ఆల్వ భాస్కర్‌రెడ్డి

బీబీనగర్, జూలై 5 (ప్రభాతవార్త)



బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో నల్లగొండ-రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికలు బుధవారం జరి గాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆల్వ భాస్కర్‌రెడ్డి నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి పాడి రైతులకు రావాల్సిన అన్ని రకాల ప్రోత్సా హకాలు తీసుకువచ్చి వారి సంక్షేమానికి నిరంతరం పాటుపడతామన్నారు. తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లు, సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో మథర్ డెయిరీ డైరెక్టర్లు, సభ్యులు తదితరులున్నారు.

## కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభం

మునుగోడు జూలై 5 (ప్రభాతవార్త)



రావిగూడెం, జక్కులవారిగూడెం గ్రామాల ప్రజలకు వర్షం వస్తే వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉండటం వలన ఎంపిపి కర్నాటి స్వామియాదవ్ వారి నిధుల నుండి రూ.5లక్షలు వెచ్చించి కల్వర్టు నిర్మాణాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జక్కుల శ్రీనివాస్‌యాదవ్, మాజీ ఎంపిటిసి గుర్రం యాదయ్య, రావిగూడెం టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వరికుప్పల హనుమంతు, జక్కులవారిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు లింగస్వామి, జక్కుల నరసింహ, దోటి రమేష్, జక్కుల లింగస్వామి, రెడ్డిమల్ల రాంశంకర్, దోటి లింగస్వామి, గుర్రం కృష్ణయ్య, బొల్లు శ్రీను, గుర్రం సైదులు, గుర్రం రాజు, మాద్గుల వెంకన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు అండగా ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, జులై 5 (ప్రభాతవార్త)



పరిస్థితులు బాగోలేక ఇబ్బందులు పడుతున్నామని ఎవరు ఆయనను ఆశ్రయించినా నేనున్నానంటూ కుటుంబ సభ్యునిగా అండగా నిలుస్తున్నారు భువనగిరి పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.మండలంలోని అమ్మనబోలు గ్రామ ఆడపడుచు చిత్రబోయిన కవిత భర్త ఉపేందర్ ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు.వారికి ఇరువు కుమార్తెలు, జీవనం గడవడం కష్టంగా ఉందని అమ్మనబోలు ఎంపిటిసి కొంపల్లి సైదులు దృష్టికి రాగా ఆయన కోమటిరెడ్డిని సంప్రదించారు, వెంటనే స్పందించిన కోమటిరెడ్డి బుధవారం హైద్రాబాదులోని ఆయన నివాసంలో వారిని పిలిపించి వారిని ఓదార్చి తక్షణ సాయం కింద రూ.50,000/- అందజేయడంతో పాటు పిల్లల భవిష్యత్తుకు అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు.అడిగిన వెంటనే సహాయం చేసి ఆదుకుని మరోసారి మానవత్వాన్ని చాటుకున్న కోమటిరెడ్డికి కవిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, జులై 5 (ప్రభాతవార్త)



కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రియ శిష్యుడు దూదల మహేశ్ తండ్రి మంగళవారం అకాల మరణం చెందగా బుధవారం నేరెడ గ్రామంలోని ఆయన స్వగృహంలో ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.వారికి కోమటిరెడ్డి తరఫున సంతాపం తెలిపి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, నరసింహ్మ, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీపతి గణేష్, తొగరవెల్లి నాగరాజు, రాచకొండ సాయి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొలాలకు వెళ్లు గుంతలను మరమ్మతులు చేయించిన ఎంపిటిసి

మునుగోడు జూలై 5 (ప్రభాతవార్త)

మునుగోడు గ్రామపంచాయితీ పరిధిలోని 2వ వార్డ్ నుండి పెద్ద చెరువుకు వెళ్లు దారి మురికి నీటితో గుంతలమయంగా ఉండటంతో అటుగా పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజ్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి 2 టిప్పర్ల మొరం సొంత ఖర్చులతో వేయించి జెసిబితో చదును చేయించారు. రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే గుంతలను మరమ్మతులు చేయించడంతో ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.



## యాదయ్య కుటుంబానికి పరామర్శ,ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, జులై 5 (ప్రభాతవార్త)



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు దూదల మహేశ్ తండ్రి దూదల యాదయ్య అకాల మరణం చెందడంతో బుధవారం ఆయన స్వగృహం నేరెడ గ్రామంలో ఆయన పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్దింటి అనిల్ రెడ్డి. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వారికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట తొగురవెల్లి నాగరాజు, వేముల సాయి కుమార్, సూరబోయిన ప్రసాద్, సాగర్ల శిరీష్, శివ సాయి రెడ్డి, దాసరి శివరాం రెడ్డి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సాలయ్య కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షుడు

నార్కట్‌పల్లి, జులై 5 (ప్రభాతవార్త)

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన పంగరెక్క సాలయ్య ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపం తెలిపి వారికి ధైర్యం కలిగించారు.ఆయన వెంట మాజీ సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, వార్డు సభ్యులు చెరుపల్లి రఘుపతి, శిరసనవాడ వెంకన్న, సోమనబోయిన యాదయ్య, చిరుమర్తి నరసింహ, చిరుమర్తి నరసింహ(డబ్బు), మోదుగు శేఖర్ రెడ్డి, చిరుమర్తి అశోక్, బొడిగె స్వామి, చిరుమర్తి వెంకన్న, సోమనబోయిన లక్ష్మణ్, విశ్వనాథుల గణేష్, బింగి సాయిరాం, రాసమల్ల సుదర్శన్, దర్ష రవి, చిరుమర్తి రమేశ్, సోమనబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇస్తే బరిలో ఉంటా

## చింతల వెంకటేశ్వర్లుయాదవ్

**హాలియా, ప్రభాతవార్త. జూలై 5:**

తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి రాష్ట్ర సాధనకై ఉద్యమించిన తనకు రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా కేసీఆర్ అవకాశం కల్పిస్తే బరిలో దిగేందుకు సిద్దంగా ఉన్నామని చింతల వెంకటేశ్వయాదవ్ అన్నారు. బుధవారం హాలియాలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ నాగార్జున సాగర్ నియోజకవర్గంలో వివిధ మండలాల్లో ఉపాధ్యాయుదిగా పనిచేసే సమయంలో తెలంగాణ ఏర్పాటుకు చేపట్టిన ఉద్యమంలో తమ వంతు పాత్ర చేపట్టినట్లు తెలిపారు. చదువుకున్న రోజుల్లో కూడా తెలంగాణ ఏర్పాటు సాధనలో చేపట్టిన పలు ఉద్యమాల్లో పాల్గొన్నట్లు, అనంతరం ఉపాద్యాయ వృత్తి చేపట్టిన తర్వాత 2002 నుంచి తెలంగాణ రాష్రనం కోసం చేసిన అనేక ఉద్మగలలో కీకలంగా పని చేస్తున్నట్లు తెలిపారు. కేఈసఅర్ 2002లో సాగు నీటి కోసం చేపట్టిన పాదయాత్రలో హాలియా నుంచి సాగర్ వరకు కేసీఅర్ పాదయాత్రలో పాల్గొన్నట్లు గుర్తు చేశారు. 2010 నుంచి జరిగిన సకల జనుల సమ్మెలో సాగర్ నియోజకవర్గం రాజకీయ జేఏసీ చైర్మన్‌గా పని చేసి తెలంగాణ సాధనలో తనవంతు పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు.



ఈప్రాంత వాసిగా అన్ని మండలాలపై రాజకీయంగా మంచి పట్టు సాధించినట్లు అందువల్ల రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని కూడా అధిష్టానం దృష్టిలో పెట్టుకొని అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సింగిల్‌విండో చైర్మన్ అలుగుల చినవెంకట్‌రెడ్డి, బొక్కమంతలపాండు మాజీ సర్పంచ్ అర్పనబోయిన వెంకన్న, బూడిద గోవిందు, చిలకల కాశి, పంగ గోవిందు, కృష్ణారెడ్డి, కాంసాని రాజశేఖర్‌రెడ్డి, పంగ శ్రీను, గుండెబోయిన నరేస్, కనకరాజు బ్రహ్మం, బొలేపల్లి నరేష్, నాగ రాజు, కోటేష్, హరీష్, బచ్చు భాస్కర్, పంగా పాపయ్య, సమర సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా, ప్రభాతవార్త. జూలై 5:**


అనుముల మండలం మదారిగూడెం గ్రామానికి చెందిన కుందారపు వెంకటేశ్వరు ఎమ్మెల్యే అఫీస్ సిస్టిమ్ అపరేటర్) మాతృమూర్తి కుందారపు పార్వతమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందడం వల్ల బుధవారం ఎమ్మెల్యే నోముల భగత్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అంతకు ముందు అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో రాష్ట నాయకులు సాదం సంపత్‌కుమార్, మండల పార్టీ



అద్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, ఎన్నమల్ల సత్యం, కుందారపు సైదులు, పోషం శ్రీనివాస్‌గౌడ్, పొదిల శ్రీను, నాగరాజు, రాయనబోయిన రామ లింగయ్య, బొమ్ము సైదులు, రావులపాటి వెంకయ్య, రమావత్ మల్లీఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ కోర్డు చట్టంను ఉప సంహరించుకోవాలి

**సంస్థాన్‌నారాయణపురం, జూలై 5 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యూనిఫార మ్ సివిల్ కోర్డు చట్టంను వెంటనే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఐఎన్‌టియుసి ఆద్వర్యంలో తహశీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నియోజవకర్గ అధ్యక్షులు ఎస్‌కె.బడేసాబ్, ఎండి.రఫి, ఎన్.సైదాచారి, పోతురాజు ఆంజనేయులు, కె.రాములు, అలీ ఖాజా, టి.సైదులు, యాదయ్య, మల్లేశం, నరేష్, హుస్సేన్, నరేందర్, శంకరయ్య, మైలారం రాములు తదితరులున్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇంటి నిర్మాణాలకు రూ.10 లక్షలు ఇవ్వాలి

**సంస్థాన్‌నారాయణపురం, జూలై 5 ప్రభాతవార్త**



భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వారి ఇండ్ల నిర్మాణాల కోసం ప్రబుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జి.సోములు డిమాండ్ చేశారు. నారాయణపురం మండల భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం కొంగరి మారయ్య అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో దోనూరి నర్సిరెడ్డి, నెల్లికంటి జంగయ్య, కడా_ల శంకరయ్య, దాసర్ల అంజయ్య, గాలయ్య, దుర్గయ్య, లింగయ్య, నర్సింహా, గాలయ్య, మల్లేశం, మల్లయ్య, కృష్ణయ్య, కాశీనాధ్, యాదయ్య తదితరులున్నారు.

## యంపిడివో కార్యాలయం ముందు ధర్నా

**నకిరేకల్, జూలై 05 ప్రభాతవార్త :**

ఇండ్లు లేని నిరుపేదలు, అర్హులైన దళితులకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం 10గంటలకు స్థానిక యంపిడివో కార్యాలయం ముందు బిజెపి ఎస్సి మోర్చ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు బిజెపి ఎస్సి మోర్చ జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ప్రకటనలో లబ్ధిదారులకు ఇస్తామన్న రూ.3లక్షలు సరిపోవని, రూ.6లక్షలకు పెంచాలని, ఇంటి స్థలం లేని పేదలకు 120 గజాల భూమిని ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో తలపెట్టిన ధర్నాకు బిజెవి వివిద మోర్చల జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అర్హులైన ధరఖాస్తుదారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు సంజయ్‌బాబుకు ఘన సన్మానము

**చౌటుప్పల్, జూలై 5 ప్రభాతవార్త**



యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా ఎన్నికైన పాశం సంజయ్‌బాబును జిల్లా మత్స్య పారిశ్రామిక అధికారి రాజారాం బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రవినాయక్, నర్సింగ్‌రావు, సాయి చరణ్, తేజ, వాసిమ అంజు, అంజయ్య, నరేష్, సలీం, సమద్, పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు ఎలబోయిన రవి శంకర్, కర్రె రమేష్, వాకిటి కృష్ణ, కుశంగుల గణేష్, మాటూరి కుమార్, బెదరబోయిన శంకరయ్య, బైరాబోయిన నర్సింహా, బోయిన ఝాన్సీ, సోమనబోయిన సతీష్, చెక్క వెంకటేశం, పెంట నర్సింహా, కొలుపుల హరినాథ్, యాట రమేష్, గుండ్ల శివ తదితరులున్నారు.

## ఘనంగా రాంబాబు జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, జూలై 5 ప్రభాతవార్త**



బిఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ జన్మదిన వేడుకలను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి నాయకత్వంలో మండల అధ్యక్షులు యాట కృష్ణ ఆద్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. చిన్నకొండూరు చౌరస్తాలో ఆయన జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. వేడుకల్లో శ్రీనివాసచారి, గంగాపురం పాండు, రంగారెడ్డి, సత్తయ్య, కోటేశ్వర్‌రావు తదితరులున్నారు.

## బిఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు

**నకిరేకల్, జూలై 05 ప్రభాతవార్త :**



బిఆర్‌టియూ రాష్ట్ర అధ్యక్షుడు జి. రాంబాబు యాదవ్‌ను హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో బుధవారం కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు బిఆర్‌టియూ మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, బిఆర్‌టియూ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సిలివేరు ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



జగిత్యాల రూరల్ మండల పరిధిలో సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం సైబర్ జాగరుక్తా దివాస్‌ను చల్‌గల్ గ్రామంలో ఉన్నత పాఠశాలలో ఎస్ఐ సధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతినెల మొదటి బుధవారం సైబర్ నేరాల గురించి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించాలి అని జిల్లా ఎస్పీ భాస్కర్ సూచన మేరకు నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, బెట్టింగ్ ఫ్రాడ్, సెక్స్ టార్షన్, లోన్ ఆప్లై గురించి వివరించడం జరిగింది. ఈ సందర్బంగా ఎస్సై సదాకర్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, లోన్, లాటరీ పేరుతో వచ్చే మెసేజ్‌లు కానీ, సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి ఆశపడి మోసపోకండి అని, ఒకవేళ ఏదైనా సైబర్ మోసంకి సంబంధించి ఎన్‌సిఆర్‌పిలో ఫిర్యాదు చేసిన లేదా టోల్‌ప్రీ నెంబర్ 1930కు తక్షణమే కాల్ చేయండి. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు స్మార్ట్‌పోన్లు కనీస అవసరాలయ్యాయి. బ్యాంకు ఖాతాలతో పోన్ నంబర్లు అనుసంధానం కావడంతో యాప్‌లు డౌన్లోడ్ చేసుకొని చాలామంది నగదు రహిత లావాదేవీలు కొనసాగిస్తున్నారు. ఓ వైపు డిజిటల్ లావాదేవీలు విస్తరిస్తుండగా అంతే వేగంగా మరోవైపు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. మొబైల్‌లో ఆటలు ఆడే సందర్బంలో వివిధ రకాల సైట్లలో అవసరమైన వస్తువులు అతి తక్కువ ధరకు లభిస్తాయని వచ్చే ప్రకటనలకు ఆకర్షితులైన వారు వెంటనే ఆ లింకులపై క్లిక్ చేస్తున్నారు. దీంతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తక్షణమే ఆ మోబైల్ నంబర్‌కు అనుసంధానంగా ఉన్న బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బు నేరగాళ్ల పరమవుతోంది. విషయం తెలుసుకునే సరికి సొమ్ము ఖాళీ కావడంతో బాధితులు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుత రోజుల్లో అనేక సైబర్ మోసాలు బాగా పెరిగాయి. వీటి నుండి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కోరారు.

# భూతగాధలో వృద్ధురాలిపై హత్యాయత్నం?

## కర్రలతో తీవ్రంగా దాడి ..
## 100కు,పోలీసులకు ఫిర్యాదు చేసిన స్పందన కరువు..

**ఆత్మకూర్(ఎస్), జూలై 5 ప్రభాతవార్త :** భూతగాదాల నేపంతో వృద్ధురాలిపై కర్రలతో తీవ్రంగా దాడి చేసి అత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన మండల పరిధిలోని కందగట్లలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన షేక్ యాకూబలి అనారోగ్యంతో ఉండగా భార్య అసేన్‌బి తన వ్యవసాయ భూమినీ దున్నిస్తుండగా భూమి పక్కనే ఉన్న షేక్ మల్సూర్, షేక్ లతీఫ్ వారి కుటుంబ సభ్యులు మరో నలుగురు కలిసి గతంలో ఉన్న గెట్టు తగాదాల నేపంతో కర్రలతో తీవ్రంగా దాడిచేశారు. సుమారు 70 ఏళ్ల వృద్ధురాలు అసేన్బిని ఆరుగురు వ్యక్తులు తీవ్రంగా దాడి చేసి హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. భూమి దున్నుతున్న ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికి రావడంతో దాడికి ప్రయత్నించిన లతీఫ్,మన్సూర్‌లు అక్కడి నుంచి పరారయ్యారని వారు తెలిపారు. ఈ దాడిలో అసేన్బి తలకు,చేతికి కడుపుపై తీవ్ర గాయాలయ్యాయి. స్పృహ పడిపోయిన అసేన్‌బిని గ్రామస్తులు కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సూర్యాపేట హాస్పటల్ తరలించారు. అసేన్ బీ పై దాడి



జ ం ు గ ు త ు న్న సమయంలో సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అందుబాటులో లేనందున పోలీసుల కు 100 కు ఫోన్ చేయగా పోలీసులు స్పందించలేదని ఆరోపించారు. మంగళవారం సాయంత్రం దాడి జరిగి తీవ్ర గాయాలై ఆసుపత్రిలో చేరిన అసేన్ బీ గురించి పట్టించుకోకపోగా దాడి చేసిన వారు పోలీసులకు ఫిర్యాదు చేశారంటూ పోలీసులు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి బెదిరించాలని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఆరుగురు వ్యక్తులు వృద్ధురాలైనఅసేన్‌బి ని ఒంటరిగా చూసి తీవ్రంగా దాడి చేయగా 100కు,ఫోన్ చేసినప్పటికీ పట్టించుకోని పోలీసులు దాడి చేసిన వారు ఫిర్యాదు చేశారంటూ తీవ్ర గాయాలతో చావు బతుకుల్లో ఉన్న అసేన్ బీ నీ స్టేషన్ కు రమ్మంటు వత్తిడి చేశారంటూ ఆరోపించారు. తన తల్లిపై దాడి చేసిన వారిని పై పోలీస్‌స్టేషన్లో మంగళవారం రాత్రి ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు కేసు నమోదు చేయకపోగా కనీసం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా పట్టించుకోలేదని కూతురు షమీన వారి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దాడి చేసిన వారికి, గాయపడిన అసేన్ బీ కుటుంబాలకి గత కొంతకాలంగా గెట్టు తగాదాలు ఉన్నాయి .గ్రామంలో పెద్దలు పంచాయతీ చేసినప్పటికీ లతీఫ్ మల్సూర్ లు యాకూబలి హుస్సేన్ బీ లను హత్య చేసేందుకు కుట్ర పన్నారని బాధితురాలు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేసి రెండు రోజులైనా పోలీసులు కనీస విచారణ చేపట్టలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. పోలీసుల నిర్లక్ష్యంపై జిల్లా ఎస్పీని కలవనున్నట్లు వారు తెలిపారు.

**ఎస్ఐ వివరణ:** ఈ విషయమై ఎస్సై యాదవెందర్‌రెడ్డినీ వివరణ కోరగా రెండు రోజులు సెలవులు ఉన్నారని బుధవారం జిల్లా మీటింగ్‌లో ఉన్న ఉన్నట్లుతెలిపారు. స్టేషన్ కు వెళ్ళాక వివరాలు తెలుసుకొని విచారణ చేస్తామని తెలిపారు.

# నిర్థేశత లక్ష్యాలను చేరుకోవాలి

**- జిల్లా ముఖ్యకార్యనిర్వహణాధికారి ప్రేమ్‌కరుణ్‌రెడ్డి**

**మిర్యాలగూడ రూరల్, జూలై 7 ప్రభాతవార్త :** స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత సమయంలో నూరుశాతం ప్రభుత్వ నిర్ధేశిత లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా ముఖ్యకార్యనిర్వహణాధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాయంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మితో కలిసి 9వ విడత హరితహారం ఉపాధి హామీ పారా మస్టర్స్, సామాజిక ఇంకుడు గుంతలు, బిసి బంధు తదితర కార్యక్రమాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం మిర్యాలగూడ మండలం అలగడప గ్రామాన్ని సందర్శించి సామాజిక ఇంకుడు గుంతల పురోగతిని సమీక్షించి హరితహారం మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని, వనరుల సృష్టి, ఉపాధి కూలీలకు పనుల కల్పన, కూలి డబ్బుల చెల్లింపు, పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించి సీజనల్ అంటువ్యాధులు ప్రభలకుండా వైద్యారోగ్య సిబ్బంది సహకారంతో ప్రజలకు అవగాహన కల్పించే చర్యలు చేపట్టడంతో పాటు తాగునీటి నల్లాల లీకేజిలను లేకుండా చూసి బ్లీచింగ్‌తో వాటర్ ట్యాంకులను క్లోరినేషన్ చేయాలన్నారు.



వారి ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిఓ టి.వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఇంచార్జి ఎపిఓ కళావతి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, సాంకేతిక సహాయకులు నిమ్మల రేణుక, పురుషోత్తం, రాజేశ్వరి, అండాలు, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

# పాఠశాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**తుర్కపల్లి, ప్రభాతవార్త :** తుర్కపల్లి మండలం ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన వాసాలమర్రి గ్రామంలో అభివృద్ధి పనుల్లో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవన నిర్మాణ పనులు, అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణ పనులు, పీహెచ్‌సీ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులను బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ ధివారీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పనులను నాణ్యతగా చేయాలని, త్వరగా పూర్తి చేయాలని, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు,మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, ఎంపీడీవో మానే ఉమాదేవి, ఈఈ వెంకటేశ్వర్లు, డీఈ శివకుమార్, ఏఈ తులసీకృష్ణ, ఉపసర్పంచ్ పలుగుల



మధు, వార్డుసభ్యులు బొల్లారం రవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆటంకం లేకుండా కృషి చేస్తున్న ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి



**కొండమల్లేపల్లి, జులై 5 ప్రభాతవార్త :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డి పదవీకాలం మంగళవారంతో 4 సంవత్సరాలు పూర్తిచేసుకున్యన సందర్భంగా ఎంపిడిఓ బాలరాజిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయితీల కార్యదర్శులు, కార్యాలయ అధికారులు సిబ్బంది కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండలం ఏర్పడిన తర్వాత ప్రథమ ఎంపిపిగా అవకాశం ఇచ్చిన మండల పరిధిలోని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు తీర్చడానికి సహకరిస్తున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పట్ల శక్తివంచన లేకుండా కృషి చేయడానికి తోడ్పాడు అందించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండలానికి ప్రథమ ఎంపిపిగా దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి ఎంపిక కావడం మండల ప్రజలు చేసుకున్న అదృష్టం అని, మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్య, వైద్యం అందరికీ ప్రాథమిక అవసరం అనే ఆలోచనతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు బాసటగా నిలవడం మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్ది ఆస్పత్రిని దత్తత తీసుకుని వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చారు. ఎన్నో కుటుంబాలకు స్థోమత లేక నిలువనీడ లేనటువంటి వారికి స్వంత ఖర్చులతో ఇళ్లు కట్టించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి మంచి మనసున్న వారిని భవిష్యత్‌లో కూడా ఆదరిస్తే దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలం రాష్ట్రంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన మండలంగా నిలుస్తుందని అన్నారు.

# ఎమ్మెల్యే గాధరి కిషోర్‌ను కలిసిన రెడ్‌క్రాస్ నూతన కమిటీ



**మోత్కూరు ప్రభాతవార్త:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు మండల శాఖ నూతనంగా ఏర్పాటయిన కార్యవర్గం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా హైదరాబాదులోని ఆయన స్వగృహంలో కలిసి బొకే, శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలో రెడ్ క్రాస్ భవనానికి నాలుగు గుంటల స్థలాన్ని ఇవ్వడంతో పాటుగా రూ.5లక్షల నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఈనెల 7వ తేదీన నూతన భవన నిర్మాణానికి గాదరి కిషోర్‌కుమార్ చేతులమీదుగా శంకుస్థాపన చేసేందుకు వస్తానని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మనర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.మేఘా రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా డైరెక్టర్లు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఎన్ చారి, మోత్కూరు మండల కమిటీ అధ్యక్షులు ఓ.సత్యనాధ్, కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకటరెడ్డి, కోశాధికారి బుస్స రవి, ప్రతినిధులు అనిల్ చేపూరి, బాలెంల మధు, అశోక్, డాక్టర్ చంద్రమౌళి, ఎస్.భాస్కరాచారి, టి.ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలో కాలుష్య నియంత్రణకు పెద్దపీట

- వంద శాతం విద్యుత్, జీరో శాతం కాలుష్య నియంత్రణే లక్ష్యం
- సాగర్ సిమెంట్ పరిశ్రమ ఎండి సమ్మిడి ఆనందరెడ్డి




**మఠంపల్లి జూలై 5 ప్రభాతవార్త :** పరిశ్రమలో కాలుష్య నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, వందశాతం విద్యుత్, జీరో శాతం కాలుష్య నియంత్రణే లక్ష్యమని సాగర్ సిమెంట్ పరిశ్రమ ఎండి సమ్మిడి ఆనందరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పరి శ్రమలో ఓల్వా కంపెనీకి చెందిన ఎలక్ట్రానిక్ టెరక్స్(లోడర్)ను ఓల్వా కంపెనీ ఎండి కృష్ణన్‌తోకలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2030 నాటికి 50శాతం విద్యుత్ వాడకం, 2050 నాటికి వంద శాతం విద్యుత్ వాడకంతో పరిశ్రమలో పూర్తిస్థాయిలో కాలుష్యనియంత్రించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దక్షణ భారతదేశంలోనే ఏ పరిశ్రమలో లేనివిధంగా సాగర్ సిమెంట్ పరిశ్రమలో ఎలక్ట్రానిక్‌యంత్రా ల వాడకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ యం త్రాల వాడకంతో శబ్ద, వాయుకాలుష్యాన్ని నియం త్రించవచ్చు ని, డిజిల్‌తో నడిపే వాహనాలకన్నా చాలా తక్కువ ఖర్చుతో ఈ వాహనాలను నడపవచ్చున్నారు. రానున్న 30ఏళ్ల కాలంలో వాయుకాలుష్యం లేకుండా డీజిల్, బొగ్గు, నీరు, ఆయిల్ వాడకం తగ్గించి బ్యాటరీల ద్వారా నడిచే యం త్రాలతో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చని, అతి త్వరలో హైడ్రోజన్ పవర్ కనెక్టివితో నడిచే యంత్రాలను తీసుకువస్తామన్నారు. వాతావరణం ఇదేవిధంగా ఉంటే 4 డి గ్రీల టెంపరేచర్ పెరుగుతుందని, ఎలక్ట్రిక్ యంత్రాల వాడకం ద్వారా ఒకటిన్నర డిగ్రీల టెంపరేచర్‌ను తగ్గించే అవకాశం ఉందన్నారు. అనంతరం ఓల్వా కంపెనీ ఎండికృష్ణన్ మాట్లాడుతూ ఈ ఎలక్ట్రిక్ వాహనాన్ని గంట ఛార్జింగ్ చేస్తే 7నుండి 8 గంటల వరకు పని చేస్తుందని, డీజిల్ కంటే చాలా తక్కువ ఖర్చు వస్తుందన్నారు. సిమెంట్ పరి శ్రమలో పర్యావరణం, ఆరోగ్యభద్రత, ఉద్యోగి సంక్షేమం, సామాజికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రతి పరిశ్రమలో వాడే విధంగా తమవంతు కృషి చేస్తామని పరిశ్రమల యాజమాన్యాలు ఎలక్ట్రిక్ వాహనాల వాడకంవైపు మొగ్గు చూపాలని, పరిశ్రమల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని, కాలుష్య నియంత్రణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన అన్నారు. అనంతరం పరిశ్రమ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ప్రెసిడెంట్ పి.గణేష్,గ్రూప్ విపి అంజిరెడ్డి, సమ్మిడి సిద్దార్ధరెడ్డి, సమ్మిడి అనీష్‌రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రమణమూర్తి, మైన్స్ సిజిఎం సుబ్రహ్మణ్యం, పరిశ్రమ అధికారులు, ఓల్వా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన బంధువు కెసిఆర్

## దేవరకొండలో పండుగలా పోడు భూముల పట్టాల పంపిణి

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్




**దేవరకొండ,5జులై,ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ రైతులకు పోడు భూముల పట్టాలివ్వడం దేశ చరిత్రలోనే మొదటిసారి అని ,పోడు పట్టాలను అందించి దశాబ్దాలనాటి సమస్యకు పరిష్కారం చూపారని దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన పోడు భూముల పట్టాల పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నియోజకవర్గంలోఉన్న 1138మంది రైతులకు పట్టాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు పోడు రైతులకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామిని నెరవేర్చారన్నారు. హక్కు పత్రాలతో రైతుబంధు,రైతుభీమా వర్తింపు ఉంటుందని అన్నారు ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనుల ఆత్మబంధువుఅని, గిరిజనుల పక్షపాతి అని పేర్కొన్నారు.వందేళ్లలో జరగవలసిన అభివృద్ధి 9ఏళ్లలోనే చేసి చూపించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో గోపిరామ్, ఎంపిపి వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటిసి బాలు, పిఏసిఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, ఏటిడిఓ రాజ్ కుమర్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి,రాజినేని వెంకటేశ్వర్‌రావు, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, నరేందర్, బాలు, బిక్కు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.




# నేటి నుండి జరిగే సమ్మెను జయప్రదం చేయండి

## -సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు



**భూధాన్‌పోచంపల్లి,ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నేటి నుండి జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు కొన్ని సంవత్సరాలుగా రూ.100 వేతనం నుండి కష్టపడుతూ గ్రామాలలో సేవలందిస్తూ గ్రామాన్ని అందచిందంగా కీలక పాత్ర పోషిస్తూ గ్రామాన్ని నిత్యం శుభ్రపరుస్తూ ఇంటింటికి నీటినందిస్తూ గ్రామంలో ఎలాంటి అపరిశుభ్రంగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటూ రోజు గ్రామంలో పనిచేస్తూ కాలం గడుపుతూ వచ్చారు కానీ వారి బ్రతుకులు మాత్రం ప్రభుత్వం మారిన గ్రామపంచాయతీ కార్మికుల బ్రతుకులు మాత్రం మారలేదని, అనేక పోరాటాల ద్వారా కొంత వేతనం పెరిగిన కార్మికుల కుటుంబాలు గడిచే పరిస్థితి లేదని, చాలీచాలని వేతనాలతో కుటుంబాన్ని లాగుతూ గ్రామంలో అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ రోజులలో అనేక రకాల వస్తువులు ధరలు పెరిగాయని వంట చేసుకునే సామాగ్రి ధరలు పెట్రోల్ ధరలు అకాశాన్ని అంటాయని , దాని ద్వారా చాలిచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతూ సేవలందిస్తున్నారని అన్నారు. దీనికి నిరసనగా పలు డిమాండ్‌లతొ౦ఓ తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి సమ్మెలోకి దిగుతున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని లేకుండా కార్మికుల హక్కులను సాధించుకునేంతవరకు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె కొనసాగుతుందని వారన్నారు. నేటి నుండి జరిగే గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో ప్రతి కార్మికులు పాల్గొని కార్మికుల హక్కులను డిమాండ్‌లను సాధించుకునే అంతవరకూ అందరూ సమ్మెలో పాల్గొనాలని వారు కోరారు.

# భర్తచేతిలో భార్య దారుణ హత్య

## కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులే కారణంటున్న గ్రామస్తులు



**కొండమల్లేపల్లి, జులై 5 ప్రభాతవార్త :** భర్తచేతిలో భార్య దారుణ హత్యకు గురైన సంఘటన కొండమల్లేపల్లి మండలంలో దేవరకొండ రోడ్డులో చోటు చేసుకుంది. ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ రోడ్డులో వెంకటేశ్వర నగర్ కాలనీలో నివాసముంటున్న మహ్మద్ అలీ, అమీరా గతకొన్ని సంవత్సరాలుగా కొండమల్లేపల్లిలో మిర్చి బండి నడుపుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు. గత పది సంవత్సరాల క్రితం తన పెద్దకూతురు అయిన సమీనా బేగం హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ రెహమాన్ అలీతో వివాహం జరిపించారు. వివాహనంతరం సయ్యద్ రెహమన్ అలీ తన భార్యతో కలిసి మల్లేపల్లిలోనే ఉంటూ జెసిబి ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. వీరికి ఒక కుమార్తె, ఇద్దరు మారులు మృతురాలు సమీనా ఉదయం ఇద్దరు పిల్లల్ని స్కూల్‌కి పంపించింది. తన చిన్న కుమారునితో ఇంట్లోనే ఉన్నది గత కొన్ని రోజుల నుంచి భార్యభర్తల మధ్య ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఇదే క్రమంలో రెహమాన్ అలీ బుధవారం ఉదయం మద్యం సేవించి ఇంట్లో ఉన్న తన భార్యపై ఘర్షణకు దిగాడు. దీంతో మద్యం మత్తులో ఉన్న సయ్యద్ రెహ్మాన్ అలీ పక్కనే ఉన్నటువంటి రోగులు బండతో భార్య తలపై గట్టిగా మోదాడు. దీంతో సమీనా బేగం అక్కడికక్కడే మృతి చెందడంతో భయాందోళనకు గురైన సయ్యద్ రెహమాన్ అక్కడి నుంచి పరారయ్యాడు. మద్యానికి బానిసై చిల్లర దొంగతనాలు చేయడంతో జెసిబి ఆపరేటర్ నుంచి తొలగించారు. దీంతో జులైగా మారిన సయ్యద్ రెహమాన్ అలీ మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులతో నిత్యం భార్యను వేధించేవాడని సమీనా బేగం తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈవిషయాన్ని బడి నుంచి వచ్చిన పిల్లలు విగతజీవిగా కిందపడి ఉన్న తల్లిని చూసి పక్కనే ఉన్న తన అమ్మమ్మ ఇంటికి వెళ్లి సమాచారం అందించడంతో హుటాహుటిన స ంఘటన స్థలానికి చేరుకొని పలీసులకు సమాచారం అందించింది. విషయం తెలుసుకున్న ట్రైనింగ్ ఐపిఎస్ శేషాద్రినిరెడ్డి, డిఎస్‌పి నాగేశ్వరరావు, ఎస్ఐ వీరబాబు తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని హత్యకుగల కారణాలను తెలుసుకున్నారు. మృతురాలి తండ్రి మహ్మద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడం జరిగింది. పరారీలో ఉన్న హంతకుడ్ని త్వరలోనే పట్టుకుంటానని పోలీసులు తెలిపారు.



# పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

తుంగతుర్తి 05 ప్రభాతవార్త

ఎంతో కాలంగా పరిష్కారం కాకుండా ఉన్న పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెడిద సోమయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్టీఓ కార్యాలయం ముందు ఆ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి ఎస్టీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఏ బకాయిలు, పిఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని 11వ పిఆర్సీ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. వాయిదా పద్దతిలో కాకుండా ఏక మొత్తంగా బకాయిలు చెల్లించాలని కోరారు. ఈహెచ్‌సి కింద అన్ని కార్పోరేట్ ఆసుపత్రిల్లో ఉచిత వైద్యం అందించాలన్నారు. మెడికల్ అలవెన్స్ రూ.600 నుండి రూ.2 వేలకు



పెంచాలన్నారు. ప్రతి నెల 1న పెన్షన్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ అధ్యక్షులు ఒరుగంటి అంతయ్య, జోగునూరి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను నిర్బంధించిన విద్యార్థుల తల్లిదండ్రులు

శాలిగౌరారం 05 ప్రభాతవార్త

మండలంలోని అడ్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24 మంది ఒక ప్రదానోపాధ్యాయుడు, ఆరుగురు ఉపాధ్యాయులు ఉండడంతో ఉన్నత అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో మండల విద్యాధికారి పిల్లలను పక్క పాఠశాలలో కలిపి పాఠశాలను మూసివేశారు. బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులను పాఠశాల గదిలో నిర్బందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యను బలోపేతం చేయాల్సింది పోయి బడులను మూసివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పాలక



మండలి స్కూల్ తెరిపించాలని తీర్మానం చేసి ఉన్నత అధికారుల దగ్గరికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ నర్సయ్య, దొనకొండ అంజయ్య, వినోద్, విజయ్‌కుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# టోకెన్ సమ్మె మధ్యాహ్న భోజన కార్మికులు జయప్రదం చేయాలి: సిఐటియు

తిప్పర్తి, జులై 5, ప్రభాతవార్త:

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు యూనియన్ (సిఐటియు) పిలుపులో భాగంగా జులై 10,11,12 తేదీలలో జరిగే టోకేన్ సమ్మెను విజయవంతం చేయాలని మధ్యాహ్నభోజన కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పోలగాని యాదమ్మ, కిన్నెర సైదులు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో ఎంఈఓ ఆఫీస్‌లో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత విద్యా సంవత్సరానికి సంబంధించి సుమారు నాలుగైదు నెలల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని అవి వెంటనే చెల్లించాలని దఫా, దఫాలుగా కలెక్టర్‌కి మెమొరండాలు అందజేసిన నేటికి బిల్లులు చెల్లించలేదని బిల్లులు రాక అప్పులు తెచ్చి పెట్టలేక కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక పోరాటాల ఫలితంగా ముఖ్యమంత్రి కార్మికులకు రూ. 2వేలు పెంచుతున్నట్లు గత సంవత్సరం 2022 మార్చి 15వ తేదిన అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి నేటికి 16 నెలలు కావుస్తున్న జీవో నెంబర్ 8ని విడుదల చేసి అమలు చేయకపోవడం విడ్డూరమని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల



10,11,12 తేదీలలో వంట బందు చేసి ఎంఈఓ ఆఫీస్‌ల ముందు నిరసన తెలియజేసి 12వ తేదిన కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అప్పటికి కార్మికుల సమస్యలు పరిష్కారం చేయనట్లయితే జులై 15వ తేది తర్వాత కార్మికుల హక్కుల సాధనకై నిరవధిక సమ్మెలోకి వెళ్ళడానికి వెనుకాడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరనసవాడ ఉమా రేణుకా, సత్తమ్మ, వెంకటమ్మ, పద్మ, మల్లమ్మ, అనసూర్య, కౌసల్య, కలమ్మ, సైదమ్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

చండూరు,5జులై,ప్రభాతవార్త:

మునుగోడు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చండూరు మున్సిపల్ కేంద్రంలో 30కోట్లతో రోడ్ల విస్తరణ పనులను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం అంగడిపేటలో డ్రైనేజి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికలముందు ఇచ్చిన హామీలలో భాగంగా రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించామన్నారు. నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇప్పటికే నియోజకవర్గంలో 38 బిటి రోడ్లకు 74కోట్లకు పైచిలుకు నిధులను ముఖ్యమంత్రి కెసిఆర్ విడుదల చేశారన్నారు. ఎన్నికలముందు ఇచ్చిన హామీలను సైతం అమలుచేస్తున్నామన్నారు. రోడ్డు విస్తరణ పనులకు పట్టణ ప్రజలు



సహకరించాలని అన్నారు. అదేవిదంగా పనులు వేగంగా ముందుకు సాగేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు అన్నపర్తి శేఖర్, కోడి వెంకన్న, యాదయ్య, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, నాయకులు గుర్రం వెంకట్‌రెడ్డి, ఉజ్జిని అనిల్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల ఐలయ్య

తుర్కపల్లి, ప్రభాతవార్త :

తుర్కపల్లి మండలం బిల్యానాయక్ గ్రామపంచాయతీ జగ్యతాండకు చెందిన భూక్య చందునాయక్ గుండెపోటుతో మృతిచెందగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య అతడి మృతదేహానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ వారి పిల్లల ఉన్నత చదువుల కోసం చేయూతనిస్తామని, ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్‌నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ. 10 వేల అర్థిక సహాయం

తిరుమలగిరి సాగర్, జులై 05, ప్రభాతవార్త:



గతంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన తిరుమలగిరి వాసి బత్తుల వినోద్‌కుమార్ కుటుంబానికి బుసిరెడ్డి పౌండేషన్ ఛైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బుధవారం నార్కట్‌పల్లి కామినేని అస్పత్రికి వెళ్లి రూ. 10 వేల అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అసరాగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మునుముందు కూడా పౌండేషన్ అధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, సర్పంచ్ శ్రవణ్‌కుమార్‌రెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, గంగయ్య, బుర్రి రామిరెడ్డి, కొంపల్లి అబ్దుల్ కరీం, చిన్నాయపల్లి సర్పంచ్ సంజీవరెడ్డి, ముస్తఫ, జనార్థన్‌రెడ్డి, జ్యోతి, రామకృష్ణ, శ్రీనాథ్, ప్రసాద్, కోటేష్, రమేష్‌చారి, భాస్కర్‌రెడ్డి, లింగస్వామి, బాలునాయక్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా భగత్‌సింగ్ విగ్రహా ఆవిష్కరణ



నూతనకల్ 05 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ విగ్రహా ఆవిష్కరణ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలందరిచే భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం విగ్రహా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విగ్రహా దాత లింగాల అవిలయ్యను, విగ్రహా ఆవిష్కరణకు సహకరించిన ప్రతి ఒక్కరిని శాలువాతో సన్మానించి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్ యూత్ అధ్యక్షులు అనంతుల మహేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు కొంగల నరేష్, చిర్ర మహేష్, ప్రధాన కార్యదర్శి గౌడిచర్ల మోజేష్, గౌరవ అధ్యక్షులు చిర్ర మధు, కోశాధికారి గుండా వీరన్న, కార్యదర్శి దేవరకొండ మహేష్, యూత్ సభ్యులు సతీష్, వెంకటేష్, నరేష్, దిలీప్, లింగన్న, శరత్, శ్రీను, శ్రీనాథ్, శ్రీధర్, రవి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.


# ఆర్థికసాయం అందజేత

నూతనకల్ 05 ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన బచ్చలకూరి వెంకయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రకళ వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, అంజయ్య, సాగర్, గణేష్, శ్రీనివాస్, కోటిరెడ్డి, ఎం.వెంకన్న, కేశవచారి, అశోక్, సైదులు, సంజీవ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను, పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలి



ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, మధ్యాహ్న భోజన వంట కార్మికులు తస్లీమా, బీషా, పల్లుగల అనూష, పల్లుగల అహల్య, రాములమ్మ, లలిత్, నర్మల, సునీత, వాణి, అరుణ, వసంత, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**
పెండింగ్ బిల్లులను, పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డీ.ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుండి జరిగే రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె నోటీసును మండల విద్యాశాఖ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఇప్పటికే బకాయిలు 9 నెలలవి రావాల్సి ఉన్నందు. సరుకులు తీసుకువచ్చి వంటలు చెయ్యలేమని అన్నారు. ప్రభుత్వమే సరఫరా చేస్తున్నందున రూ.3వేలు కాకుండా అంగన్‌వాడీ కస్తూరిభా వారికి ఇస్తున్నట్లు కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వేతన బకాయిలను వెంటనే అందించని యెడల జూలై 10వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. నిరవధిక సమ్మెలో భాగంగా 7వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, సిలువేరు దుర్గయ్య,

# శ్రీరామకృష్ణ సాయి మందిరంలో సామూహికంగా ఆషాడ గోరింటాకు వేడుకలు

**రాజాపేట, ప్రభాతవార్త :**
రాజాపట మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో మంగళవారం ఆషాడ మాసం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు సామూహికంగా గోరింటాకు వేడుకల కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా శ్రీవాసవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలోని దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సేకరించిన గోరింటాకును నూరి పాటలు పాడుకుంటూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గోరింటాకు సామూహికంగా నూరి అరచేతిలలో వివిధ రకాల డిజైన్లు వేసుకున్నారు. ఒకరినొకరు మైదాకు అరచేతులలో వేసుకుని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని ఏటా జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. అంతకు ముందు రోజు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకటరామకృష్ణప్రసాద్ శర్మ ఆషాడమాసంలోని గోరింటాకు ప్రత్యేకతను మహిళలకు వివరించారు.



# అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోండి

## -కౌన్సిలర్ భోగ భానుమతి

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**
భూధాన్‌పోచంపల్లి మండల పరిధిలోని మున్సిపాలిటీలోని మార్కండేయనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన్న కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. అంగన్‌వాడీ టీచర్ జీ.వసంత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ బోగ భానుమతి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లులు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, బిడ్డ పుట్టిన 6 నెలలు నిండిన తరువాత బిడ్డకు అదనంగా అనుబంధ ఆహారం అందించాలని, బిడ్డకు 6 నెలల వరకు తల్లి పాలు సరిపోతాయని, తల్లి పాలలో ఉన్న ప్రోటీన్స్ విటమిన్ బిడ్డకు సరిపోతాయని, 6 నెలలు నిండిన తరువాత బిడ్డ ఎదుగుదలకు అదనంగా ప్రోటీన్స్, విటమిన్స్, ఖనిజ లవణాలు అందించాలని, కాబట్టి అంగన్‌వాడీ




సెంటర్‌లో 7 నెలల నుండి 3 సంవత్సరాల వరకు బిడ్డకు అదనంగా బాలామృతం ఇవ్వడం జరుగుతుందని, బిడ్డకు కనీసం రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తల్లులకు తెలియజేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి

**గుండాల ప్రభాతవార్త:**
మోత్కూరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్, బిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఆత్మకూరు, గుండాల, మోత్కూరు, అడ్డగూడూర్ మండలాలోని పేద విద్యార్థులు డిగ్రీ విద్యను అభ్యసించడానికి సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి తదితర ప్రాంతాలకు వెళ్లి చదువుకోలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. కొంతమంది విద్యార్థులు చదువులు అర్ధాంతరంగా ఆపేస్తున్నారని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో పైన తెలిపిన మండలాల విద్యార్థులకు డిగ్రీ విద్యను అభ్యసించడానికి సులభంగా ఉండే విధంగా నాలుగు మండలాలకు కేంద్ర బిందువైన మోత్కూర్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బివిఎస్ జిల్లా నాయకులు చెరుకు శివరాజు, ఏఐఎస్ఎఫ్, వీవీఎస్, నాయకులు



జిల్లా రాకేష్, సింగారం సందీప్, ఎం.జానీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన బీర్ల ఐలయ్య

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



తుర్కపల్లి మండలం శ్రీనివాసపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో గల గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ధనావత్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ ఆధ్వర్యంలో నేటి నుండి జరిగే సమ్మె నోటీసు అందజేత

**రాజాపేట, ప్రభాతవార్త ::**



గ్రామపంచాయతీ సిబ్బంది రాజాపేట మండలం కమిటీ సమ్మె నోటీసును బుధవారం ఎంపీడీవో ఎంపీవోలకు పోలీసు స్టేషన్ ఎస్సైకి అందజేశారు. రాష్ట్ర యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు 6వ తేదీ నుండి సమ్మె కొనససాగించదలచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ బాధ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చైర్మన్‌కు ఘనసన్మానం

**రాజాపేట, ప్రభాతవార్త :**



ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన మోత్కుపల్లి ప్రవీణ్ జ్యోతిని బుధవారం రాజాపేట పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పట్టుశాలువాతో కప్పి పూలమాలలతో సత్కరించారు. ఆలేరు మార్కెట్ కమిటీని వర్గానికి చైర్మన్ పదవి రావడం చాలా సంతోషంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్, సీనియర్ నాయకులు ఎర్రగుంట ప్రభాకర్, నియోజకవర్గ సీనియర్ నాయకులు తాటికాయల నరేందర్, జిల్లా నాయకులు రాంగోళ్ల శ్రీను, యాదగిరిగుట్ట మండల కన్వీనర్ నుంచు ప్రవీణ్, ఆలేరు మండలకన్వీనర్ గుండెపు మధు, రాజాపేట నాయకులు పెద్దోళ్ళ ప్రభాకర్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ప్రభుత్వం

గుర్రంపోడ్, జులై 5, ప్రభాతవార్త: గుర్రంపోడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రోజున నిర్వహించిన జన ఆరోగ్యసమితి మీటింగ్‌కు ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అనంతరం ఫైలేరియా బాధితులకు బకెట్లు, సబ్బులు, న్యాప్కిన్‌లు మరియు ఆశా వర్కర్లకు, ఏఎన్ఎంలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెయిటింగ్ హాల్ లేక ఓపి పేషంట్లు ఇబ్బంది పడుతున్నారని ఎంపిపి దృష్టికి తీసుకరాగా స్థానిక శాసన సభ్యులు నోముల భగత్ దృష్టికి తీసుకెళ్ళి సమస్యను వివరించి త్వరలోనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీపాద సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు భవాని చక్రవర్తి, యుడిసి సల్మాన్, సూపర్వైజర్ సైదులు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పాండురంగారావు సేవలు అభినందనీయం

చింతపల్లి, 5జులై, ప్రభాతవార్త: ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహకారం అందించడమే లక్ష్యంగా, కన్నతల్లికి, ఉన్న ఊరుకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న మల్రు పాండురంగారావు సేవలు అభినందనీయం అని తీదేడు గ్రామ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండల తీదేడు గ్రామానికి చెందిన మల్రు పాండురంగారావు ఉమ్మడి నల్లగొండ జిల్లా తెలంగాణ ఇంధన వనరులశాఖ నల్లగొండ జిల్లా మేనేజర్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆయనను బుధవారం సర్పంచ్ జితేందర్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఆయన మరెన్నో పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా తాను ఉన్నానంటూ ముందుకు వచ్చి మానవతా దృక్పదంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామంలో ఏ నిరుపేద చనిపోయినా తక్షణ సహకారం అందిస్తూ, ఆ కుటుంబాలను ఓదారుస్తూ మానవసేవే మాధవ సేవగా ముందు వెళుతున్నారని అన్నారు. గత 10 సంవత్సరాలుగా తీదేడు గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి ఆదరాభిమానాలు అందుకుంటున్న పాండురంగారావు సేవలు అభినందనీయం అని కొనియాడారు. కన్నతల్లికి, ఉన్న ఊరుకు సేవ చేయడం ఆనందంగా ఉందని మల్రు పాండురంగారావు పేర్కొన్నారు. ఆయన మరెన్నో పదోన్నతులు అందుకుని, మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని కోరుకుంటూ, తీదేడు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, మల్రు చలపతిరావు, మల్రు హరగోపాల్‌రావు, మల్రు వెంకటేశ్వర్‌రావు, గునమోని శ్రీనివాస్, కాయితి శ్రీనివాస్‌రెడ్డి, మల్రు మీనారావు, మల్ర శ్రీరాములు, మల్రు శ్రీనివాస్‌రావు, మల్రు సురేందర్‌రావు, ఆఫీస్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.



## వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపు తథ్యం

చింతపల్లి, 5జులై, ప్రభాతవార్త: వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపు తథ్యం అని చింతపల్లి బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ అన్నారు. భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటి నిర్వాహక చైర్మన్‌గా నియమింపబడిన హుజూరాబాద్ శాసన సభ్యులు ఈటల రాజేందర్‌కి బుధవారం ఆయన నివాసంలో చింతపల్లి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ శాలువాతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఈటెల సమర్థవంతమైన నాయకత్వంలో ప్రత్యర్థి పార్టీల ఎత్తులకు పై ఎత్తులు, వ్యూహాత్మక మార్గదర్శకం, రాజకీయ చాణిక్య అనుభవంతో బిజెపి ఒకశక్తిగా ఎదిగి వచ్చే ఎన్నికలలో అధికారాన్ని చేజిక్కించుకుంటుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికలలో బిఆర్ఎస్‌కు ప్రజలు బుద్ధిచెప్పి బిజెపికి పట్టం కట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలెపల్లి గ్రామ సర్పంచ్ కాసోజు బ్రహ్మచారి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్‌రెడ్డి, గొట్టె పర్వతాలు, లక్ష్మణ్‌సాగర్, బాలరాజ్, పిట్టల శ్రీను, తదితర కార్యకర్త మిత్రులు ఉన్నారు.



## ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధచూపాలి

చింతపల్లి, 5జులై, ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధచూపాలని చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి సూచించారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆమె ఆధ్వర్యంలో ఆశాడే కార్యక్రమం నిర్వహించి ఆశాకార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ప్రజల ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఆశాకార్యకర్తలు వారి పరిధిలోని గ్రామాలలో నిత్యం పర్యటిస్తూ సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆరోగ్య సిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉంటూ, దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో గర్భిణి స్త్రీలను గుర్తించి వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూసుకోవాలన్నారు. టిబి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి పిహెచ్‌సిలో పరీక్షలు చేయించాలని, బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి నెలకు సరిపడా ఎన్సీడీ కిట్‌లు అందజేయాలని ఆశావర్కర్లకు సూచించారు. అనంతరం ఆశావర్కర్లకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సూపర్వైజర్ విజయ, ఏఎన్ఎంలు, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు, పాల్గొన్నారు.



## అంగిరేకుల బుచ్చయ్య మృతి బాధాకరం

చింతపల్లి, 5జులై, ప్రభాతవార్త: చింతపల్లి మండలం మాల్ పట్టణానికి చెందిన అంగిరేకుల బుచ్చయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం బుచ్చయ్య దశదిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల జగదీష్, సత్యనారి, అంగిరేకుల గోవర్ధన్ కొండూరు శ్రీనివాస్, మాన బాస్కర్, మల్లోజు జగన్, బాదేపల్లి నిరంజన్, గడ్డం శేఖర్‌గౌడ్, ఆకుతోట నరసింహ, మల్లోజు గోపి, నరేష్, సుమన్, హరి, తదితరులు ఉన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జాజిరెడ్డిగూడెం 05 ప్రభాతవార్త



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కోరారు. బుధవారం మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై, హరితహారం, సీజనల్ వ్యాధుల పట్ల కళాకారులు కళాజాత కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ధరఖాస్తుల ఆహ్వానం

త్రిపురారం, 5జులై, ప్రభాతవార్త: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల కొరకు ఈ నెల 10నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెన్నాయిపాలెం ఓపెన్ స్కూల్ సమన్వయకర్త, జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లావూరి వెంకన్ననాయక్ తెలిపారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కనీస విద్యార్హతలు ఉన్నవారు పదవ తరగతి, పదవ తరగతి ఉత్తీర్ణులైనవారు ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసే అవకాశం ఉందన్నారు. ప్రవేశాలకొరకు అవసరమైన ధ్రువపత్రాలతో 9849573645 ను సంప్రదించాలన్నారు. ఆయన వెంట సహాయ సమన్వయకర్త మాలోదశరథ నాయక్ ఉన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

...ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి

చింతపల్లి, 5జులై, ప్రభాతవార్త:



పౌష్టికాహారం తీసుకున్నప్పుడే తల్లికి, చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ జ్ఞానేశ్వరి అన్నారు బుధవారం మండలంలోని మదనాపురం, ఉమ్మాపురం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, మమత, రాములమ్మ, మంజుల, తల్లులు, పాల్గొన్నారు.

## ఈ పాస్ ద్వారానే ఎరువులను, విత్తనాలను అమ్మాలి

తుర్కపల్లి, ప్రభాతవార్త: ఈ పాస్ ద్వారానే ఎరువులను, విత్తనాలను అమ్మాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, భువనగిరి ఏడీఏ దేవ్‌సింగ్, యాదగిరిగుట్ట ఏడీఏ పద్మావతిలు అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం కేంద్రంలో జిల్లా వేతన తనిఖీ బృందంచే ఎరువులు, విత్తన దుకాణాలు, శ్రీశ్రీనివాస ఫర్టిలైజర్ షాప్, మాదాపూర్ గ్రామంలోని శ్రీవెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఈ పాస్ మెషిన్‌లో తేడాలను గుర్తించి ఎరువులు ఈపాస్ ద్వారానే అమ్మాలని డీలర్లు బాలరాజు, సతీష్‌లను ఆదేశించారు. ప్రతి రోజు సీడ్స్ స్టాక్ బోర్డును అప్‌గ్రేడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దుర్గేశ్వరి పాల్గొన్నారు.



# 28వ వార్డులోని వక్ఫ్ భూమిని బేషరుతుగా పేదలకు కేటాయించాలి

## -పేద ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## -కాంగ్రెస్ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్



భువనగిరి ప్రభాతవార్త:

పట్టణంలోని పాషామి అషుర్ఖానా పీర్ల కొట్టానికి చెందిన 963 సర్వే నెంబర్‌లోని ఒక ఎకరం 18 గుంటల భూమిని బేషరుతుగా పేదలకు కేటాయించాలని 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కైరం కొండా వెంకటేష్ ప్రభుత్వాన్ని వక్ఫ్ బోర్డును డిమాండ్ చేశారు. భారత్ టాకీస్ ఎదురుగా ఉన్న ఒక బోర్డు స్థలాన్ని కౌన్సిలర్ నైనా తనకు తెలవకుండా కొంతమంది వ్యక్తులు వక్ఫ్ బోర్డు భూమిని ఇప్పిస్తామని పేద ప్రజల నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తు మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఆ భూమిని 28వ వార్డులో ఉన్న ఇల్లు లేని పేద ప్రజలందరికీ ప్లాట్లు చేసి ఇవ్వాలని కౌన్సిలర్ ప్రభుత్వం కోరారు. గతంలో కొంత మంది ఆ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నం చేసారని, దానిని పూర్తిగా అడ్డుకున్నామని, ప్రస్తుతం ఆ వక్ఫ్ భూమిని అలాగే వదిలేస్తే మళ్ళీ కబ్జాకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఒంగోలు స్థలాలను ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వార్డు కౌన్సిలర్‌గా తనకు సమాచారం ఇవ్వాలని, వెంటనే వారిపై చర్యలు తీసుకునే విధంగా పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఒకవేళ వాస్తవంగా వక్ఫ్ బోర్డు అధికారులు పేద ముస్లిం ప్రజలకు వక్ఫ్ భూములు కేటాయిస్తే నా యొక్క 28వ వార్డుతో పాటు వివిధ వార్డులలో కూడా ముస్లిం మైనార్టీలు ఉన్నారని, వారందరికీ కూడా వక్ఫ్ భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కేటీఆర్‌కు అలాగే మైనార్టీ మినిస్టర్ కొప్పుల ఈశ్వర్, వక్ఫ్ బోర్డు సీఈఓ, చైర్మన్ యాదాద్రి జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరుగుతుందని త్వరలో వారిని కలిసి జిల్లా లోని వక్ఫ్ భూముల పరిరక్షణ కొరకు అటుపడతామన్నారు. వక్ఫ్ బోర్డు వారు బేషరుతుగా పేద ప్రజలకు భూమి కేటాయించని యెడల జిల్లా వక్ఫ్ బోర్డు కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.

# అనారోగ్య బాధితుడికి ఎల్‌వోసీ మంజూరు



మోత్కూరు ప్రభాతవార్త:

ఇటీవల కిడ్నీ సంబంధిత సమస్యతో బాధ పడుతున్న మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని 6వ వార్డు ఇందిరానగర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కందుకూరి యాకయ్య హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పటల్‌లో ఉండి వైద్యం చేయించుకుంటుండగా మెరుగైన వైద్యం చేయ్యాలని వైద్యులు చెప్పడంతో ఆ విషయాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిశోర్‌కుమార్ దృష్టికి తీసుకపోగా ఆ కుటుంబానికి అండగా నేనుంటా అంటూ రూ.2,50,000 ఎల్‌ఓసీ ఇవ్వగా బుధవారం ఆ ఎల్‌ఓసీని నిమ్స్ హాస్పిటల్‌కి వెళ్లి అందజేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్, మోత్కూర్ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ వనం స్వామి, వారితోపాటు పందుల సురేష్ తదితరులు ఉన్నారు. అనంతరం యాకయ్య కుటుంబ సభ్యులు పాట్లాడుతూ.. తుంగతురి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ మా కుటుంబానికి పేద్దన్నగా అనేక రకాలుగా అండగా ఉంటూ, మా ఆరోగ్య సమస్య తెలిసిన వెంటనే రూ.2,50,000 ఎల్‌ఓసీ ఇచ్చిన మెరుగైన వైద్యం చేయించిన ఎమ్మెల్యేకి జీవితాంతం ఋణపడి ఉంటామని అన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య



మోత్కూరు ప్రభాతవార్త:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభ జస్టిస్ అన్నారు. బుధవారం కళాశాలలో ప్రవేశం పొందిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్య సంస్థల్లో అనుభవం కలిగిన అధ్యాపకుల చేత నాణ్యమైన విద్యా బోధన అందించడం జరుగుతుందని, ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలో ప్రబారపు మాయలో పడవద్దని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గత విద్యాసంవత్సరంలో రెండవ సంవత్సరం పూర్తి చేసిన ఆరుగురు విద్యార్థులు కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో 5 సంవత్సరాల పాటు సుమారు 2.50 లక్షల పొందే వీలుందన్నారు. అలాగే ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చరల్ కోర్సుల్లో ఫీజు రియంబర్స్‌మెంట్ అందిస్తున్నారు. ప్రభుత్వ పరంగా అందజేసే

# తొండి ప్రమాణం చేస్తేనే బండి పదవి ఉండింది

## -ఎమ్మెల్యే సునీతా మహేందర్‌రెడ్డి



గుండాల ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయం ఆవరణలో తొండి ప్రమాణం చేస్తేనే బండి సంజయన పదవి ఉడి పోయిందని ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆమె పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమవేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సాధ్యం కానీ హామీలు ఇస్తూ ప్రజలను నట్టేట ముంచడానికి వచ్చే జెండాలను పాతర పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి శోభన్, జడ్పిటిసి కోల్కొండ లక్ష్మీ రాములు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్లు దార సైదులు, బొంగు శ్రీశైలం, ఎండిఓ శ్రీనివాసరావు, స్థానిక సర్పంచ్ తోటకురి రాధిక రాజు, మాజీ జడ్పి వైస్ చైర్మన్ గడ్డమీద పండరి, మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈటెల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలిపిన గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి ప్రభాతవార్త:



హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు బిజెపి అధిష్టానం తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి బుధవారం ఈటెల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షులు కిషన్‌రెడ్డి, బీజేపీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌ల ఆధ్వర్యంలో పార్టీ భావాన్ని వ్యక్తం చేశారు. అందుకు నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

# యాదగిరిగుట్టకు మెడికల్ కాలేజీ మంజూరు

గుండాల ప్రభాతవార్త:

యాదగిరిగుట్టలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆమె గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిల సహకారంతో యాదగిరిగుట్టలో మెడికల్ కాలేజీ మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విజ్ఞప్తి చేయగా తక్షణమే స్పందిస్తూ యాదగిరిగుట్టలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె పేర్కొన్నారు. మెడికల్ ఏర్పాటుతోపాటు యాదగిరిగుట్టలో 300 పడకల ఆసుపత్రికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడం అభినందనీయమన్నారు. మెడికల్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, అందుకు తోడ్పడ్డరాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు, జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిలకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాస్తవంగా మెడికల్ కాలేజ్ ఏర్పాట్లు, 300 పడకల ఆసుపత్రి ఏర్పాటుతోపాటు 100శాతం మెడికల్ సీట్లు తెలంగాణ విద్యార్థులకే దక్కేల ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేయడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దళితులకు క్షమాపణ చెప్పాలి

భువనగిరి ప్రభాతవార్త:



దళిత బంధు పథకాన్ని తమ గ్రామ దళితులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించిన అనంతరం గ్రామ మహిళా దళితులను దూషించి అవమానపరిచిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు దళితులకు క్షమాపణ చెప్పాలని, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన హామీలపై నిలదీసిన ప్రజలకు సమాధానం చెప్పకుండా ఆయన అనువాయులతో దౌర్జన్యం చేయించి దళిత మహిళలను దూషింఇచ అవమాన పరచడం సూచనియమన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టడానికి కులాల వారీగా కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని గతంలో చేసిన విధంగానే ఈసారి మోసం చేయడానికి ఎమ్మెల్యే గ్రామాల పర్యటన చేస్తున్నారని విమర్శించారు. నియజకవర్గ వ్యాప్తంగా గ్రామాల పర్యటన చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని, రుణమాఫీ చేయలేదని విమర్శించారు. ఎమ్మెల్యే అసమర్థతో గుణావ్యానికి కాలువ పిల్లాయి పల్లి కాలువ పనుల టెండర్లను రద్దు చేశారని ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. దళితులకు క్షమాఫన చెప్పని ఎడల నియోజకవర్గంలో ఏ గ్రామములో తిరిగిన అడ్డుకుంటామని హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్ ఉడుత కృష్ణ యాదవ్, పకీరు కొండల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోటే స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వంగాలను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతా

## -ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

*గుండాల ప్రభాతవార్త:*

వంగాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలబెడతామని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆమె మండలంలోని వంగాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. వెనుకబడ్డ వంగాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వంగాల నుంచి తుర్కలశాపురం గ్రామానికి వెళ్లే రోడ్డను బిటి రోడ్డుగా మార్చడానికి నిధులు మంజూరు చేయడంతోపాటు గ్రామంలోని దళితులకు దళితబంధు పథకాన్ని మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పార్టీల తారతమ్యం లేకుండా అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ప్రతి ఒక్కరు వంగాల గ్రామంలో పాలుపంచుకోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. మండలంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా వంగాల గ్రామం ముందు వరుసలో నిలవడం, అందుకు తోడుపడుతున్న సర్పంచ్ పాల అబ్బులు తోపాటు ఆయనకు సహకరిస్తున్న పాలకవర్గ సభ్యులను, ప్రభుత్వ అధికారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వంగాల కొండగడప గ్రామాల మధ్య నుంచి వెళ్లే బిక్కేరు వాగులో చెక్ డ్యాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. వంగాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే నిధుల వర్షం కురిపించారు. అంతకుముందు అంబాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ సంఘ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.



పాచిల్ల గ్రామపంచాయతీకి నూతనంగా మంజూరైన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేవారు. నూతనంగా మంజూరైన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎంపీపీ అమరావతి శోభన్, జడ్పిటిసి కోల్కొండ లక్ష్మీరాములు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, ఎండిఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ జ్యోతి, పంచాయతీరాజ్ శాఖ డివిజన్ ఇంజనీర్ హేమంత్, ఎస్ఐ డి.యాకన్న, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్, సర్పంచ్, ఫోరం కన్వీనర్లు దార సైదులు, బొంగు శ్రీశైలం ఎండిఓ శ్రీనివాసరావు, మార్కెట్ వైస్ చైర్మన్ మూల శ్రీనివాస్, సర్పంచ్‌లు తోటకురి రాధిక రాజు, బద్ధం బాషిరెడ్డి, పాల అబ్బులు, పందుల రేఖ, మొసలి విజితారెడ్డి, జక్కుల బిక్షమయ్యే ఎంపీటీసీలు కోర్నునరేష్, కుంచాల సుశీల అంజిరెడ్డి, పొన్నగాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

## మానవుని మనుగడకు ఆదారం చెట్టు

*మాడ్గులపల్లి, జూలై 5 ప్రభాతవార్త*

మానవుని మనుగడకు ఆధారం చెట్లని తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పంపిణీ చేసిన ప్రతి మొక్కను నాటి సరంక్షించాలని మాడ్గులపల్లి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి అన్నారు. బుధవారం మండలంలోని తోపుచర్ల గ్రామపంచాయితీలో తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి పోరెండ్ల సునీత, జడ్పిహెచ్ఎస్, యూపిఎస్ ప్రధానోపాధ్యాయులు చాపల శ్రీనివాస్, సాంబశివారెడ్డి, అంగన్వాడీ టీచర్ చంద్రకళ, షేక్ హుస్సేన్; జరీనా బేగం,



బొమ్మపాలెం వెంకటయ్య, వల్లపుదాసు రాములు, బొడ్డు లింగయ్యయాదవ్, మారేపల్లి వెంకన్న, నన్నెబోయిన పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధి విద్యాశాఖ లక్ష్యం

*మిర్యాలగూడ రూరల్, జూలై 7 ప్రభాతవార్త*

విద్యార్థుల సమగ్రాభివృద్ధి విద్యాశాఖ లక్ష్యమని మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలాజీనాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని గాంధీపార్క్, ప్రాథమికొన్నత పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, అరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందిస్తున్నామని,, మిర్యాలగూడ మండల పరిధిలోని 9వేల మంది విద్యార్థులు లబ్ధిపొందుతున్నారన్నారు. తరగతి వారిగా అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు అభ్యసన అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నామని, విద్యార్థుల శారీరక వికాసానికి దోహదపడే క్రీడలకు కూడా ఒక పిరియడ్ కేటాయించి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను అదరించి సహకరించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.కరువ, మునగాల రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన దైద రవీందర్

*నకిరేకల్, జూలై 05 ప్రభాతవార్త :*

నకిరేకల్ పట్టణంలోని చంద్రహాస్ యువజన సభ్యుడు కందాళ సంపత్‌రెడ్డి మాతృమూర్తి కందాల యాదమ్మ అనారోగ్యంతో, నకిరేకల్ పవర్ లూమ్ సంఘం గౌరవ అధ్యక్షుడు దేవులపల్లి రాములు గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం వారి మృతదేహాలను కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. యాదమ్మ కుటుంబానికి రూ.7 వేలు, రాములు కు టుం బానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, దేవులపల్లి వెంకన్న, గోలి బాస్కర్, రమేష్, శ్రీరాములు, అమ్మదాస్, శంకర్, కృష్ణ, యూసుఫ్, వంటెపాక సతీష్, నక్షత్, సతీష్ ఉన్నారు.

# బాసర త్రిపుల్‌ఐటికి ఎంపికైన సాయి

*మాడ్గులపల్లి, జూలై 5 ప్రభాతవార్త*



ఎస్ఎస్‌సి 2023 పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పొట్ల సాయి బాసరలోని ట్రిపుల్ ఐటికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిం హనాయక్ తెలిపారు. సోమవారం ప్రకటించిన ట్రిపుల్ ఐటి విద్యార్థుల ఎంపిక జాబితాలో సాయి సీట్ పొందినట్లు ఆయన తెలిపారు. త్రిపుల్ ఐటి సీటు సాధించిన సాయిని ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు అభినందించారు. సాయి ట్రిపుల్ ఐటిలో సీటు సాధించడంపట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# టిఎన్ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో డిఇఓకు వినతి

*మిర్యాలగూడ క్రైం, జూలై 7 ప్రభాతవార్త*



విద్యారంగంలో నెలకొన్న పలు సమస్యలను తీర్చాలంటూ టిఎస్ఎన్ఎఫ్ అధ్వర్యంలో బుధవారం డిఇఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రారంభమై 25 రోజులు గడుస్తునప్పటికీ పాఠ్యపుస్తకాలు అందక విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారని, ప్రభుత్వం వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికి పాఠ్య పుస్తకాలు,నోట్‌బుక్స్, యూనిఫామ్ తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడిని అరికట్టాలని, గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సతీష్, సందీప్, అర్.రమేష్‌నాయక్, నూకపంగ కాశయ్య, శోభన్, అనుముల సైదులు, చిలుకల వెంకన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్‌పాస్ కౌంటర్ పున: ప్రారంభం

*నకిరేకల్, జూలై 05 ప్రభాతవార్త :*



నకిరేకల్ మెయిన్ సెంటర్‌లోని బస్‌స్టాప్ నందు టిఎస్ఆర్‌టిసి సూర్యపేట డిపో ఆధ్వర్యంలో వికలాంగులు, విద్యార్థులకు నెల వారి సీజన్ టికెట్ ప్రతి రోజు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇవ్వనున్నట్లు కంట్రోలర్ ఎంఎ మన్నన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. 20 రోజులకు డబ్బులు చెల్లించి ఎంఎస్‌టి టికెట్‌తో నెల మొత్తం ప్రయాణించవచ్చని తెలిపారు.

# ఐఐఐటి సీటు సాధించిన విద్యార్థులను అభినంధించిన ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, జూలై 5 ప్రభాతవార్త*

మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు త్రిపుల్ ఐటిలో సీట్లు సాధించారు. సీటు సాధించిన విద్యార్థులు ఎం.శ్రుతి, ఆర్.అనిల్, ఎం.మాగేష్‌లను,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీపతిరావు, లోక్యానాయక్, నరసింహ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు

- గోదావరిఖనిలో పాతపల్లి ఎల్లయ్య యాదవ్ భరోసా యాత్ర
- పాల్గొన్న అసంఘటిత కార్మికులు, కార్మిక నాయకులు
- కోల్ బెల్ట్ ఏరియాలో సంచలనం సృష్టించిన బిఆర్ఎస్ యాత్ర
- యాత్రను ప్రారంభించిన బిఆర్ఎస్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి





గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్రంలో టిఆర్ఎస్–బిఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యధిక శాతం మెజారిటీతో ఘన విజయం సాధించి, ముచ్చటగా మూడవ సారి ముఖ్యమంత్రి అవుతారని పాతపల్లి ఎల్లయ్య యాదవ్ అన్నారు. గోదావరిఖని పట్టణ నడిబొడ్డున వెలసిన పోచమ్మ దేవాలయంలో బుధవారం నాడు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన బిఆర్ఎస్ పార్టీ ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీ పోచమ్మ మైదానం నుంచి ప్రారంభమై శివాజీనగర్, లక్ష్మినగర్, కల్యాణ్ నగర్‌ల మీదుగా మేదరి బస్తీలో యాత్ర జరిగింది. ఈ బిఆర్ఎస్ భరోసా యాత్రను 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్ ప్రారంభించారు. వివిధ కాలనీల నుంచి జరిగిన ఈ ప్రదర్శన ప్రధాన చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మూడవసారి ముఖ్యమంత్రి కావాలని బిఆర్ఎస్ భరోసా యాత్రను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల పేదల ప్రజల కోసం, నిరుపేదల అభివృద్ధి కోసం 24గంటలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రాన్ని బంగారు రాష్ట్రంగా తీర్చిదిద్దడం కోసం, ఈ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం, కరువు లేకుండా చేయడం కోసం, ప్రజలు సుఖ సంతోషాలతో, ప్రతీ ఒక్కరికి తిండి, కూడు, గుడ్డ ఉండే విధంగా 24 గంటలు పనిచేస్తుంటే చూసిన కాంగ్రెస్, బిజెపి నాయకులు అనేక విమర్శలు చేస్తున్నారని, కళ్లుండి చూడలేక, చెవులు ఉండి వినలేక కెసిఆర్ సంక్షేమ, అభివృద్ధిని జీర్ణించు కోలేకపోతున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడు గుర్రాల రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతుంటే కాంగ్రెస్, బిజెపి నాయకులు ఈర్షతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదలు కూడా బిఆర్ఎస్ పార్టీ వెన్నుదండిగా ఉండి మూడవసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను చేయాలని, బిజెపికి, కాంగ్రెస్ గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రామగుండంలో రాబోయే ఎన్నికల్లో 40వేల పైచిలుకు బిసిలున్న ఈ ప్రాంతం నుంచి యాదవ సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ ఇవ్వాలని తాము అధిష్టానాన్ని కోరుతామని, యాదవ సామాజిక వర్గానికి చెందిన తాను రామగుండం నుంచి టికెట్ ఆశిస్తు న్నానని అన్నారు. ఇదే నియోజక వర్గం నుంచి గతంలో గెలిచిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలను తీర్చలేక పోయారని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచలేక పోయారని అన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగులను ఆదుకోలేకపోయారన, ఈ ప్రాంత మంతా అవినీతి ప్రాంతంగా మారిపోయిందని, ఈ ప్రాంతంలో దోపిడీ దారులు, అవినీతి పరులు ఎక్కువైపోయారని అన్నారు. ఈ ప్రాంతంలో మెజారిటీగా ఉన్న యాదవ కులం నుంచి ఉన్న తనకు ఈ సారి టికెట్ ఇస్తే ఈ ప్రాంతాన్ని కెసిఆర్ కలలు కన్నట్లుగా తీర్చిదిద్దుతామని అన్నారు. కార్యక్రమంలో సంఘటిత, అసంఘ టిత కార్మిక నాయకులు కొమ్ముకుమారస్వామి, బి.మహేందర్, పి.కిషన్, జె.రాజ్‌కుమార్, పి.కొము రయ్య, బి.లక్ష్మినారాయణ, సిహెచ్. రాజమల్లు, బి.శ్రీనివాస్, ఎం.లక్ష్మణ్, ఎం.రవి, పి.నర్సయ్య తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దినదిన గండం నూరేళ్లున్నట్లుగా మారింది

- దేశంలో రోజుకో కుంపటి రగిలిస్తున్న కాంగ్రెస్ - అధ్యక్ష మార్పు సామాజిక సమీకరణే
- తెలంగాణలో గెలుపు దిశగా లక్ష్యం - ఈ నెల 8న వరంగల్‌లో మోడీ సభ - బిజెపి నేత 'గుజ్జుల' వెల్లడి



పెద్దపల్లి, ప్రభాతవార్త.

దేశంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దినదిన గండం నూరేళ్లు అన్నట్లుగా మారిందని, తెలంగాణలో మూడోస్థానానికే ఆ పార్టీ పరిమితం కానుందని, మెజారిటీ స్థానాలలో బిజెపి అధికారంలోకి రానుం దని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి అన్నారు. కాజిపేటలో ఏర్పాటు చేయనున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు ఈ నెల 8న రానున్న ప్రధాని నరేంద్ర మోడీ సభ, సన్నాహక సమావేశం బుధవారం గుజ్జుల నివాసంలో నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాటా డుతూ సామాజిక సమీకరణలో ం‌ల భాగంగానే బిజెపి నూతన అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఈటెల రాజేందర్ నియామకం జరిగిందని అన్నారు. వీరి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలందరూ సైనికుల వలే పని చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ చేతిలో తెలంగాణ ప్రజలు చిక్కుకొని విలవిల లాడుతున్నారని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ నిర్వాకం వల్ల రోజుకో కుంపటి రగులుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు పార్టీలతో ప్రజలకు ఉపయోగం ఏమీ లేదని స్పష్టం చేశారు. భారత ప్రరధాని నరేంద్ర మోడీ పరిపాలన తీరును ప్రపంచ దేశాలు హర్షి స్తున్నాయని, ఆయన నేతృత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకుపోతామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 13 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకునే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో గెలుపే అంతిమ లక్ష్యంగా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. పూర్వ అధ్యక్షుడితో కలిసి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తామని వెల్లడించారు. అదేవిధంగా ఈ నెల 8న కాజిపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు విచ్చేస్తున్న మోడీ సభకు కార్య కర్తలను భారీగా తరలించనున్నట్లు వివ రించారు. తెలంగాణకు నూతన నియామకాలు చేపట్టిన కేంద్ర పార్టీకి కృతజ్ఞ తలు తెలి పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు మీస అర్జున్ రావు, నాయకులు కౌశిక్ హరి, కర్రె సంజీవ్ రెడ్డి, కాసర్ల జనార్ధన్ రెడ్డి, ఠాకూర్ రాంసింగ్, పిన్నింటి రాజు, వెల్లంపల్లి శ్రీనివాస రావు, పల్లె సదానందం, పర్శ సమ్మన్న, ఆదికేశవ రావు, ఎండి.ఫహీం, శ్రీనివాస్ గౌడ్, ముస్త్యాల సంతోష్, గుడ్ల వెంకటేష్, జంగ శ్రీనివాస్‌రెడ్డి, మౌటం నర్సింగం, పెండ్యాల కుమార్, చాత రాజు నరేష్, కాసంగొట్టు విజయ్ తదితరులున్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

- దాతను సన్మానించిన కమిటీ సభ్యులు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన కీ॥శే జంగం ఎల్లయ్య భార్య చిన్నక కుమారుడు జంగం కుమారస్వామి సంధ్యారాణి వారి తండ్రి జ్ఞాపకార్థం 20,116 రూపాయల విరాళంగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దాత జంగం కుమారస్వామి సంధ్యారాణి, చిన్నకను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు.

## ముత్తారం మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన దాసరి లక్ష్మి


ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల విద్యాధికారిగా దాసరి లక్ష్మి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఇఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దాసరి లక్ష్మిని ఎంఇఓ కార్యాలయం ఆవరణలో ముత్తారం మండల యూనియన్ బాధ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు అధ్యక్షులు వేగోళం సత్యనారాయణ గౌడ్, టిటియు అధ్యక్షులు అనిల్ కుమార్, టిపియుఎస్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, డిటిఎఫ్ అధ్యక్షులు దేవేందర్, ఎస్‌టియు అధ్యక్షులు కిన్నెర శ్రీనివాస్ ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుని పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా కొనసాగుతున్న కూనూరు పావని వెంకన్నల పెద్ద కుమార్తె కూనూరి అంజలి సంవత్సరికం కార్యక్రమంలో ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు బొనగాని రమేష్, లక్కం ప్రభాకర్, తోడేటి శశి కుమార్, కోల విజయ్, దేశిని రాజేశం, బొనగాని సాగర్, వేగోలపు వెంకన్న, బొనగాని సురేష్ తదితరులున్నారు.

## నిబంధనలు పాటించకుండా నడిపిస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవీందర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు కనీస వసతులు పాటించకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న స్కూల్ బస్సులను సీజ్ చేయాలని డిస్ట్రిక్ట్ రవాణా శాఖ అధికారికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా కనీస వసతులు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా నడిపించడం జరుగుతుందని, సీట్ కెపాసిటీ కంటే అధిక లోడుతో విద్యార్థులను తరలించడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. వెంటనే నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్, నాయకులు శివాజీ, నవీన్ తదితరులున్నారు.

# విద్యార్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ పమేలా సత్పతి





**భువనగిరి ప్రభాతవార్త:** విద్యార్థులు గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకొని పఠనాసక్తిని పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. బుధవారం భువనగిరి మండలం చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ లైబ్రేరీని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులలో పఠనాసక్తిని, చదువు పట్ల ఆసక్తిని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహదపడతాయని, విద్యార్థులు క్రమం తప్పకుండా పుస్తకాలను చదువాలని, గ్రంధాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న పఠానోత్సవ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులలో అభ్యసనా సామర్థ్యం పెరిగేందుకు వీలుగా బుధవారం బోధన కార్యక్రమాల ద్వారా బిగ్గరగా ధారాళంగా చదివించడం జరిగిందని, తద్వారా విద్యార్థులతో పఠనా నైపుణ్యాలు పెంపొందాయి అని అన్నారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర విద్యా శాఖ రాష్ట్రం మొత్తం గత జూన్ 26 నుండి ఈనెల 31 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో పఠనోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు పఠనం చాలా ముఖ్యమైన అంశమైనందున పాఠశాలల్లో ఉన్న లైబ్రరీ బుక్స్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులలో ధారాళంగా చదవడంతోపాటు చక్కటి చేతిరాత అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టుగా పీపుల్ ఫర్ ఇండియా వారు మొబైల్ లైబ్రరీ ద్వారా భువనగిరి మండలంలోని పాఠశాలలకు బుక్స్ అందిస్తున్నారని, ప్రతి వారం కొత్త పుస్తకాలు ఇవ్వడం జరుగుతున్నందున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ వారు విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించడానికి మొబైల్ లైబ్రరీని ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ప్రణాళికబద్ధంగా కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎస్.భాస్కర్, ఉపాధ్యాయ బృందాన్ని బుధవారం బోధనలో బాగా చదువతున్న విధ్యార్థులను, సమన్వయంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులను, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు తమ పిల్లలను ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నందుకు అభినందించారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ.. మన ఊరు మన బడి కింద పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు సమకూరు తున్నందున, ప్రభుత్వం ఉచిత పుస్తకాలు, రాగిజావ తదితర విద్యార్థులకు ఉపయోగపడే చర్యలు తీసుకున్నం దున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని కోరారు. ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల అడ్మిషన్లు పెరగడానికి కృషి చేయాలని, ఈ సంవత్సరం పదవ తరగతిలో వంద శాతం పలితాలతో పాటు ఎక్కువ మంది విద్యార్థులు పదికి పది జిపిఎ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయ ణరెడ్డి, సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ కొండల్ రెడ్డి, స్కూలు మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ కె.భాస్కర్; విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పి.వెంకట్రామిరెడ్డి, వనజ, నగరాజ కుమారి, సయ్యద్ అలీ, ఎం.వేణుగోపాల్, పి.యాదగిరి, బి.సుజాత, పి.సువర్ణ, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి ప్రభుత్వ వైద్య కళాశాల మంజూరు పట్ల ప్రభుత్వ విఫ్ హర్షం

-సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు

-ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి



**భువనగిరి/యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. గుట్టలో నిర్మిస్తున్న 100 పడకల ఆస్పత్రికి అనుసంధానం చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. గతంలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను కలిసి యాదగిరిగుట్టలో వైద్య కళాశాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించిన్నట్లు తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించి, ఉత్తర్వులు జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు. స్వామివారి ఆలయానికి వివిధ దేశాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు విపరీతంగా పెరిగిపోయారని, వైద్య కళాశాలతోపాటు 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. త్వరలో గుట్టలో కళాశాల ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని సేకరించి ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డిలకు ప్రభుత్వ విఫ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## జూలూరు గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ల పర్యటన

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి భూధాన్‌పోచంపల్లి మండలం జూలూరు గ్రామపంచాయతీ అలినగర్‌లో యాదవ సంఘం కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం జూలూరు గ్రామంలో పర్యటించి పైళ్ళ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ని ప్రారంభించారు. గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రజక సంఘం, కురుమ సంఘాల భవనాలకు పునరుద్ధరణకు ఆమోదం తెలిపారు.



## ఎన్నికల నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఎన్నికల నిబంధనలపై రెవిన్యూ, పోలీస్ అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సార్వత్రిక ఎన్నికల సమాయాత్తంలో భాగంగా జిల్లాలోని రెవిన్యూ, పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధి విధానాలపై పలు సూచనలు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపుకు రెవిన్యూ, పోలీస్‌శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రల హేతుబద్ధీకరణలో పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు, కొత్త కేంద్రాల ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని ఆదేశించారు. ఎన్నికలలో భాగంగా చేపట్టాల్సిన విధి విధానాలు, ఎన్నికల కమీషన్ నిబంధనలు, రెవిన్యూ, పోలీస్ అధికారులు తప్పనిసరిగా పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాల తరలింపు ప్రతిపాదనలు కూడా రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు వెంటనే పంపాలని సూచించారు. ఎని ్నకల నిర్వహణలో సిబ్బంది కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్, ఎస్. మోహన్‌రావు, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, ఆర్డీవోలు రాజేంద్రకుమార్, కిషోర్‌కుమార్, డిఎస్పీ నాగభూషణం, వెంకటేశ్వరరెడ్డి, రవి, ల్యాండ్స్ రికార్డ్సు ఎడి నాగేందర్, రెవిన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## బదిలీ పైన వెళ్తున్న అధికారినికి ఘనంగా వీడ్కోలు

నూతన అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. శ్రీనివాస్

జిల్లా ఎస్పి కె. అపూర్వరావు




**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** జిల్లా పోలీస్ పాలన విభాగంలో (డిపిఓ)లో గత నాలుగు సంవత్సరాలుగా ఏ.ఓగా పనిచేస్తూ 12వ బెటాలియన్ అన్నపర్తికి బదిలీ పైన వెళ్తున్న ఆర్.మంజుభార్గవిని జిల్లా పోలీస్ కార్యాలయంలో యస్.పి వీడ్కోలు సభ నిర్వహించారు. ఘనంగా పూలమాల, శాలువాతో సత్కరించి ఆమె చేసిన విధులను కొనియాడారు. ఈ సందర్భంగా యస్‌పి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో అధికారులకి, సిబ్బందికి బదిలీలు అనేది సహజం. పని చేసిన చోట ఉత్తమ ప్రతిభ కనబరిచి అందరి మన్ననలను పొందాలని మునుముందు ఆయురారోగ్యాలతో ఉంటూ అనేక పదోన్నతులు పొందాలని అన్నారు. నూతన అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ జి.శ్రీనివాస్ కరీంనగర్ పిటిసి నందు విధులు నిర్వర్తిస్తూ నల్లగొండ (డిపిఓ) పాలన విభాగంలో ఓఏగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్వాగతం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి కె.ఆర్.కె. ప్రసాద్‌రావు, సూపరిండెంటెండ్ దయాకర్, షబ్బీర్, సబితా, సిఐలు పి.యన్.డి ప్రసాద్, జితేందర్‌రెడ్డి, శ్రీను, కొండల్‌రెడ్డి, ఆర్‌ఐలు స్పర్జన్‌రాజ్, హరిబాబు, కృష్ణారావు, నరసింహ, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు, డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.